# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

గురువారం 27, జులై 2023 16 పేజీలు


## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను పూర్తి చేయాలి

- ప్రతి క్లస్టర్ పరిధిలో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ ప్లాంటేషన్ రెండు వారాల్లో పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్



2వ పేజీలో...

# అధిక వర్షాలతో రైతాంగం విలవిల



వరద ముంపుకు గురౌతున్న వరి పొలాలు

జాలువారి పోతున్న పత్తి, మొక్కజొన్న, మిరప

చెరువులు, కుంటలకు గండ్లు పడుతున్న వైనం

నష్ట పోతున్న రైతులు, మత్స్యకారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : అతివృష్టి,అనావృష్టితో మొదట నష్టపోయేది రైతాంగమే అని చెప్పవచ్చు. అందులో భాగంగానే గత 9 రోజులుగా కురుస్తున్న అధిక భారీ వర్షాలతో ఆరు తడి పంటలతో పాటు, వరి పంట, కూరగాయల తోటలకు నష్టం జరుగగా, పై నుండి వచ్చే వరద నీరు చెరువులలో, కుంటలలో చేరుకోని నీరు మత్తడి దూకగా, కొన్ని ప్రాంతాలలో కట్టలు తెగి గండ్లు పడి చేపలు కొట్టుకుపోయి రైతులకు, మత్స్యకారులకు తీవ్ర నష్టం జరుగుతుంది.

2 లో..



2లో...

## ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు

34వేల మంది బీసీ బిడ్డలకు చేకూరనున్న లబ్ధి

ఈనెల 28న జీవీ విడుదల, లోగో లాంచింగ్

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీసీ విద్యా సంబంధిత అంశాఇలైన జాతీయ సంస్థల్లో బీసీ రియంబర్మెంట్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు సకల వసతులు వంటి నూతన కార్యక్రమాలకు సంబంధించి జీవో విడుదల, నూతన లోగో విడుదలను ఈనెల 28న శుక్రవారం బీసీ మంత్రులు గుంగుల కమలాకర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వి.శ్రీనివాస్ గౌడ్‌తోపాటు బీసీ సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇతర నేతల సమక్షంలో విడుదల చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఈ మేరకు కరీంనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బీసీలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో వందశాతం ప్రసవాలు జరిగేలా చూడాలి

జిల్లా వైద్యధికారి సుమన్ మోహన్

2 లో..



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకుంటే భ్రూణ హత్యలు ఉండవనీ జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్ అన్నారు. బుధవారవం సమీకృత కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్యాధికారి అధ్యక్షతన పిసి,పిఎన్‌డిటి యాక్ట్ జిల్లా అడ్వైజరీ కమిటి సమావేశం నిర్వహించారు.

## ప్రాణం తీసిన ఈత సరదా

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు వాటర్ ఫాల్స్‌లో పడి యువకుడు మృతి చెందిన సంఘటన పెద్దపల్లి జిల్లా సబితం వాటర్ ఫాల్స్ వద్ద బుధవారం చోటు చేసుకుంది. కరీంనగర్‌లోని కిసాన్ నగర్‌కు చెందిన మానుపాటి వెంకటేష్ (23) వివేక నందా డిగ్రీ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసుకున్నాడు. కాలేజీలో స్నేహితులతో కలిసి వాటర్ ఫాల్స్ సందర్శనకు రాగా, ప్రమాదశాత్తు అందులో పడి మృతి చెందాడు.



2లో...

# అధిక వర్షాలతో రైతాంగం విలవిల

మొదటి పేజీ తరువాయి..

దీంతో ఈ అధిక వర్షాలతో రైతుల వారి వారి పొలాల్లో మట్టి, ఇసుక పెట్టడంతో రైతులు విలవిలలాడుతున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలతో పాటు మరో రెండు కొత్త మండలాలు ఏర్పాటు చేసినారు. కాగా జగిత్యాల జిల్లాలో రైతులు వరి పంట ఎక్కువగా సాగు చేస్తుంటారు.కాగా ఈ వర్షాకాల సీజన్ మొదలైనా నాటి నుండి జూన్ మాసంలో ఒక్క సారైన వర్షం పడకపోగా జులై మాసంలో 17 తేది సోమవారం నుండి నేటి వరకు 9 రోజుల నుండి ప్రతి రోజు రాత్రి పగలు ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు మొదట పత్తి మొక్కజోన్న పసుపు పంటలు వేయగా వర్షాలు కురువక పోవడంతో విత్తనాలు మొలకెత్తలేదు. దీంతో రైతులు మళ్ళీ విత్తనాలు వేసినారు. మొలకెత్తిన విత్తనాలు పత్తి,మిరప,మొక్కజోన్న, పంటలలో వర్షపు నీరు నిలుస్తుంది. మొలకెత్తిన మొక్కలు జాలువారి పోతున్నాయి. నీటి నిలువతో మొక్కలు మురిగి పోతున్నాయి. అంతేకాకుండా కూరగాయలు తీగజాతి అయిన బీర,సోర, కాకరతో పాటు ఆకుకూరలు నీరు నిలిచి తోటలు నీటిలో మునిగిపోతున్నాయి. అంతే కాకుండా జిల్లాలో వరి పంట ఎక్కువగా సాగు చేయగా ఇప్పటికీ 70 నుండి 80 శాతం వరకు వరి నారు రైతులు వేసినారు. వర్షాలకంటే ముందుగా వరి నారు పెట్టిన రైతుల పంట పొలాల్లో అధిక వర్షాలతో నీరు నిలువడం వరదలకు వరి నారు కొట్టుక పోవడం పొలాలు గండ్లు పడడంతో పొలంలో నీరు ఎక్కువగా ఉండడంతో నారు మురిగి పోవడంతో పాటు రోగాలు వచ్చే పరిస్థితి ఉన్నది. వ్యవసాయ బావిలలో నీరులేని కొందరు రైతులు నారు ఆలస్యంగా పోయడంతో పొలాలు నారు పెట్టడం ఆలస్యం అవుతుంది. ఈ అధిక వర్షాలతో వరద ముంపుకు గురి కావడం పొలాలలో ఇసుక మేటలు పెట్టడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 8 రోజుల నుండి కురుస్తున్న అధిక వర్షాలతో వరద ప్రవాహం ఎక్కువ కావడం చెరువులు కుంటలు నిండడం, మత్తడి లపైనుండి వరద నీరు ప్రవహించడంతో పాటు కొన్ని ప్రాంతాలలో చేరువు, కుండల కట్టలుతెగి పోయినాయి. వాగులు పొంగి పోర్లుతుండడంతో పాటు రోడ్ల వెంట వుండే బ్రిడ్జిలు మునిగి పోయి వాహనాల రాక పోకలు నిలిచి పోతున్నాయి. జిల్లాలోని కొన్ని గ్రామాలలో వంతెనలు వరదలకు మునిగి పోవడంతో రాకపోకలు నిలిచి పోయినాయి. పల్లెలు, గ్రామాల మధ్య సంబంధాలు లేకుండా నాలుగు,ఐదు రోజులు కావస్తుంది.అంతే కాకుండా ఈ అధిక వర్షాలతో వరదలు చెరువులకు, కుంటలకు చేరి గండ్లు పడుతుండడంతో సంవత్సరాల కొద్ది పెంచుకున్న చేపలు కొట్టుకు పోతున్నాయి.దీంతో చేపలు సంవత్సరాల కొద్ది పెంచి చేతికి వచ్చే సమయంలో చేరువలకు, కుంటలకు, గండ్లుపడి, తెగిపోవడంతో చెపలు కొట్టుకు పోవడంతో మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. అధిక వర్షాలతో చేపలు కొట్టుకు పోయి తీవ్రం నష్టం జరిగిన మత్స్యకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరుతున్నారు. అంతే కాకుండా ఈ అధిక వర్షాలతో రైతులు పలు జాగ్రత్తలు పడుతూ వ్యవసాయ,ఉద్యానవన శాఖ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ వరి పంటలను ఆరుతడి పంటలను, కూరగాయల పంటలలో అధిక దిగుబడులు పొందే అవకాశాలు ఎంతగానో ఉంటాయి.



### వరద నీరుతో వేసిన పొలాలు తీవ్ర నష్టం

**సోమిరెడ్డి బుచ్చిరెడ్డి,రైతు బాలపెల్లి**



అధిక వర్షాలు గత పదిరోజుల నుండి కురుస్తుండటంతో వరదలు పంట పొలాలకు రాగా,గతంలో పెట్టిన పొలాల్లో నీరు నిలిచి నారు మురిగిపోతుంది.ఈ వర్షాలతో దుద్గిన పొలాలు నారు పెట్టకపోవడంతో నారు ముదిరిపోతుందని,ఒకవేళ పెట్టిన పొలాలు వర్షాలతో నారు మొలవక వరదకు కొట్టుకుపోయి ఇసుకమేటలు పెడుతున్నాయని,మళ్లీ ట్రాక్టర్లతో దున్ని నారు పెట్టే పరిస్థితి ఉన్నదని,మళ్లీ నారు పెడదామంటే నారు లేదని వాపోతున్నారు.వరద నీరు ఆరుతడి పంటలు మొక్కజొన్న, పత్తి,కూరగాయలలో నిలిచిపోతుండటంతో చెట్లు పెరుగక మురిగి పోతున్నాయన్నారు. రైతులు ఈ వర్షాలతో తీవ్రంగా నష్టపోతున్నామన్నారు.

చేతికచ్చిన చేపలు సముద్రం పాలు

### ప్రభుత్వం మత్స్యకారులకు జాలీలు అందజేయాలి

**కొండ్ర గంగారాం,మాజీ అధ్యక్షులు,గంగపుత్ర సంఘం జగిత్యాల**



గత పదిరోజుల నుండి తీవ్రంగా పడటంతో కుంటలు,చెరువులు నిండి వరదలలో చేపలు కొట్టుకుపోతున్నాయని,గత సంవత్సరం వేసిన చేపలు,ఈ సంవత్సరం దసరాకు చేపలు పట్టి విక్రయించాల్సి ఉండగా,ఒక్కొక్క చేప కిలో,కిలోనర అయినాయని,చేతి కచ్చిన చేపలు జాలీలు లేకపోవడంతో కొట్టుకుపోయి సముద్రం పాలు అవుతున్నాయని,ప్రభుత్వం చేపలు పిల్లలు ఇస్తుంది కానీ,జాలీలు కూడా ఇచ్చి మత్స్యకారులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా

మొదటి పేజీ తరువాయి..

అనంతరం పెద్దపల్లి ఫైర్ ఆఫీసర్ దేవనంది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సేఫ్టీ అధికారులు వెంకటేష్ మృతదేహాన్ని వెలికి తీశారు. వాటర్ ఫాల్స్ వద్ద నీటి ప్రవాహం అధికంగా ఉందని, ఎవరూ సందర్శనకు రావద్దని పోలీసులు ఎన్ని మార్లు విన్నవించిన యువత పట్టించుకోవడం లేదని పేర్కొంటున్నారు. బసంతనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభిస్తున్నారు.




# ఎస్సీ, ఎస్టీ విద్యార్థులతో సమానంగా బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు వసతులు

మొదటి పేజీ తరువాయి..

విద్యనే అన్నింటికి మూలమని, సామాజిక సమానత్వం విద్యతోనే సాధ్యమనే గొప్ప నిర్ణయంతో ముఖ్యమంత్రి బీసీలకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. నిన్ననే తెలంగాణ బీసీ బిడ్డలకు జాతీయ స్థాయిలోని నేషనల్ ఇన్స్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లోని ప్రతిష్టాత్మక ఐఐటీ, ఐఐఎం, ఎయిమ్స్ తదితర 200లకు పైగా విద్యాసంస్థల్లో బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అందజేసే పథకాన్ని ప్రకటించుకున్నామన్నారు. వెనుకబడిన వర్గాల పోస్ట్ మెట్రిక్ హాస్టల్ విద్యార్థులకు తీపికబురు కేసీఆర్ సర్కార్ అందిస్తుందన్నారు. ప్రీమెట్రిక్ హాస్టల్ విద్యార్థుల మాదిరే రాష్ట్రంలోని బీసీ పోస్ట్ మెట్రిక్ హాస్టల్ల విద్యార్థులకు సైతం సంపూర్ణ వసతులు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 302 పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లలోని 34వేలకు పైగా బీసీ విద్యార్థులకు ఈ సంవత్సరం నుండి భోజన, వసతితో పాటు పూర్తి స్థాయిలో కాస్మెటిక్ చార్జీలు, ఫులన్ బ్లాంకెట్స్, బెడ్ షీట్స్, కార్పెట్, నోట్ బుక్స్ తదితర సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. గతంలో భోజన వసతి మాత్రమే అందజేసేవాళ్లమని, నేటి నిర్ణయంతో విద్యార్థులు మరింత ఉత్సాహంతో విద్యను అభ్యసించి రాష్ట్రం పేరును నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే బీసీ గురుకులాల విద్యార్థులు రాష్ట్రం పేరును జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఘనంగా నిలుపుతున్నారని, మంగళవారమే రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలోని ప్రతిష్టాత్మక సంస్థల్లో చేరే బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ప్రకటించిందని, ఇలాంటి అవకాశాలు కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి ప్రత్యేకంగా మంత్రి గంగుల ధన్యవాదాలు తెలియజేశారు.



### ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను

# పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఆయిల్ మాప్ లక్ష్యాలను ప్రణాళికబద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో క్లస్టర్, డివిజన్ వారీగా సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ పంటల సాగు, రైతు వేదికల వినియోగంపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధి విశేష కృషి చేస్తుందని, ఆయిల్ పామ్ సాగుతో ఎంత లాభదాయకమని, రైతులు, ప్రత్యామ్నాయ పంట కింద ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. 1991 సంవత్సరంలో భారత దేశం 30శాతం తినే నూనె దిగుబడిచేసుకుంటే, నేడు మన దేశం 97శాతం తినే నూనె దిగుబడి చేసుకుంటున్నామని, ఆయిల్ పామ్ సాగు వల్ల రైతులకు, దేశానికి ఆర్థికం దోహద పడుతుందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. వచ్చే రివ్యూ సమావేశం నాటికి ప్రతి క్లస్టర్‌లో 10 ఎకరాలకు ఆయిల్ పామ్ ప్లాంటేషన్ పూర్తి చేయాలని, లేని పక్షంలో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. వ్యవసాయ క్లస్టర్ పరిధిలో ఉన్న 5 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్న పెద్ద రైతులను, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకొని ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే విస్తృత ప్రయోజనాలను వివరిస్తూ ప్రణాళిక బద్ధంగా లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. రైతు వేదిక పరిధిలోని క్లస్టర్ పరిధిలో ఆధునిక వసతులను వినియోగిస్తూ మంచి లాభాలు అర్జించిన రైతుల వివరాలను ఫొటోలతో పెట్టాలని కలెక్టర్ తెలిపారు. రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు అందుబాటులో ఉన్న, ఉండే సమయాన్ని వివరిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు కొంత సమయం అందుబాటులో ఉండి రైతులతో చర్చించాలని అన్నారు. సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, పెద్దపల్లి హార్టికల్చర్ అధికారి ఎ.జ్యోతి, రామగుండం, మంథని హార్టికల్చర్ అధికారి జె.శ్రీకాంత్, వ్యవసాయ శాఖ ఎడిఎలు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులున్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రులలో

# వందశాతం ప్రసవాలు జరిగేలా చూడాలి

మొదటి పేజీ తరువాయి..

**- జిల్లా వైద్యాధికారి సుమన్ మోహన్**

ఈ సందర్భంగా డిఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలలో కనీసం 80శాతం సంస్థగత ప్రసవాల సంఖ్యను పెంచేందుకు జిల్లా కలెక్టర్ మిషన్ 80 శ్రీకారం చుట్టారని అన్నారు.మిషన్ 80 లక్ష్య సాధనకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ ఆఫీసర్లు,సిబ్బంది కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎవరైన భ్రూణ హత్యలకు పాల్పడిన,లింగనిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిసిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో 105 ఆసుపత్రులు,25 స్కానింగ్,సిటిసి కేంద్రాలను తనిఖీ చేశామన్నారు.కనీసం 3 స్పెషలిస్ట్ డాక్టర్లు ఉంటేనే మల్టీ స్పెషాలిటి హాస్పిటల్ అని పెట్టుకోవాలని అన్నారు.ఫర్మ్ పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేస్తామని స్పష్టం చేశారు.ఉక్రెయిన్‌లో ఎండి చేసిన ఇక్కడ ఎంబీబీఎస్ తో సమానం అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ రజిత,ఇమ్యునేషన్ అధికారి మహేష్, కమిటి సభ్యులు చింతోజు భాస్కర్,మామిండ్ల దశరథం, శోభారాణి, రామానుజమ్మ, బాలయ్య తదితరుల పాల్గొన్నారు.



# నిర్లక్ష్యంతోనే ఎఎల్‌పిలో ప్రమాదం

**- బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి - రక్షణ చర్యల్లో సింగరేణి విఫలం**

**- కోటి రూపాయల పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో మంగళవారం రెండవ షిఫ్ట్‌లో లాంగ్ వాల్ మిషన్ ఓస్ పైప్ ఉడిపోయి అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎంజెడబ్ల్యూ కార్మికుడు బూర్ల సారయ్య (40) ఛాతికి బలంగా తగలడంతో అక్కడికక్కడే మృతి చెందడం, సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంతోనే చోటు చేసుకుందని పలువురు నాయకులు ఆరోపించారు. సింగరేణి రామగుండం ఏరియా ఆసుపత్రికి సారయ్య మృతదేహాన్ని తీసుకు రాగా పలువురు రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రోధిస్తున్న కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యం చెప్పారు.

## ప్రమాదాలకు నిలయంగా ఎఎల్‌పి

**- టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

సారయ్య మృతదేహాన్ని రామగుండం బిఆర్ఎస్ ఆశావాహులు టిబిజికెఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, జడ్పిటిసి కందుల సంధ్యారాణి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాతపల్లి ఎల్లయ్య యాదవ్, మాజీ మేయర్ కొంకటి లక్ష్మినారాయణ, కేశోరాం గుర్తింపు సంఘం అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి పరిశీలించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా మిర్యాల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎఎల్‌పి ప్రాజెక్ట్ ప్రమాదాలకు నిలయంగా మారుతుందని అన్నారు. పని ప్రదేశాల వద్ద యాజమాన్యం ఎలాంటి రక్షణ చర్యలను చేపట్టడం లేదని, రక్షణ విషయంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. మృతుని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వారి వెంట టిబిజికెఎస్ నాయకులు గంద్ర దామోదర్ రావు, గౌతం శంకరయ్య, యాదవ రెడ్డి, రత్న మాల తదితరులున్నారు.

## కనీస రక్షణ సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి విఫలం

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

సారయ్య మృతదేహాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించి, కుటుంబ సభ్యులను ఓదార్చిన అనంతరం మాట్లాడుతూ కనీస రక్షణ సౌకర్యాలు కల్పించడంలో సింగరేణి విఫలం అవుతుందని, కేవలం ఉత్పత్తి మీదనే దృష్టి పెడుతుందని, కార్మికుల రక్షణ, సంక్షేమంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట ఎం.రవికుమార్, ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్ తెలిపారు.

## ఉత్పత్తిపై ఉన్న శ్రద్ధ రక్షణపై లేదు

**- కార్మిక సంఘాల నాయకులు**

సింగరేణి యాజమాన్యంకు ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదని కార్మిక సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, జనక్ ప్రసాద్, తుమ్మల రాజారెడ్డి, టిజిఎల్‌బికెఎస్ ప్రధాన కార్యదర్శి ఐ.క్రిష్ణ అన్నారు. సారయ్య మృతదేహాన్ని పరిశీలించిన వారు మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా అధికారులు వ్యవహరించడం వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, కార్మికులు మృత్యువాత పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రమాదంపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుని కుటుంబానికి కోటి రూపాయల పరిహారం అందించాలని అన్నారు.

## ఎమ్మెల్యే పిఏ.వరప్రసాద్‌ను పరామర్శించిన జివిఆర్

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పీఏ చిన్న మాధవివరప్రసాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు ఎమ్మెల్యే పిఏ ప్రసాద్‌ను పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శాతరాజు యాదగిరి, ధర్మేందర్, కిన్నెర సారయ్య, మల్లం అనిల్‌కుమార్ ఉన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ కొత్త కొండ శంకర్‌కు మూడు రోజుల జైలు శిక్ష పడ్డట్లు రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. శంకర్‌ను గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ డి.వెంకటేష్ ముందు బుధవారం హాజరు పరిచినట్లు చెప్పారు. రెండవ సారి అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడుపుతూ దొరినందున మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మళ్లీ మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష ఎక్కువ విధించడంతోపాటు లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించినట్లు తెలిపారు.

## గుండె పోటుతో మాజీ ఎంపీటీసీ మృతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండలంలోని ఆరెపల్లి గ్రామపంచాయతీ పరిధి మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ఎనగందుల వెంటేష్ బుధవారం గుండపోటుతో మరణించారు. మంగళవారం రాత్రి గుండెపోటు రాగా కుటుంబీకులు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు.

## ఇల్లందు క్లబ్‌లో గోరింటాకు వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



అధిక శ్రావణ మాసం సందర్భంగా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని బంగ్లాస్ ఏరియాలో గల ఇల్లందు క్లబ్‌లో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్‌హాజరై జ్యోతి ప్రజల్వన చేసి లక్ష్మి దేవి అమ్మవారి ఫొటోకు, గోరింటాకు నూరుటకు ఉపయోగపడే రోలు, రోకలికి పూజలు చేసి వేడుకలను ప్రారంభించారు. గోరింటాకు విశిష్టతను ఈ సందర్భంగా ఆమె వివరించారు. అనంతరం అధికారుల సతీమణులు, మహిళలు, యువతులు అరచేతులకు గోరింటాకు పెట్టుకొని వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఇతర జిఎంల సతీమణులు జయ సాంబయ్య, పద్మ వెంకటేశ్వర్లు, లేడీస్ క్లబ్ సెక్రటరీలు బీనాసింగ్, సహాయ కార్యదర్శి నీరజ, ట్రెజరర్ స్వరూప సభ్యులు రజిత, రజనీ, శ్రీలత తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన సింగరేణి జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ కలెక్టరేట్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు ఆయన మొక్క అందజేశారు. ఆర్జీ 1 ఏరియాకు సంబంధించి భూ సేకరణ అనుమతులు, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, చందనాపూర్ గ్రామం ఎస్సీ కాలనీని ఖాళీ చేయించడంపై కలెక్టర్‌తో చర్చించారు. వీరితోపాటు ఎస్టేట్ మెనేజర్స్ బాలసుబ్రహ్మణ్యం, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

## వివాహిత ఆత్మహత్య

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని చాకుంట గ్రామానికి చెందిన ఒక వివాహిత ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తులు అందించిన సమాచారం మేరకు గ్రామానికి చెందిన (25) ఇంట్లో ప్యాను హుక్కుకు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్య పై పలు అనుమానలు రేకేత్తుతున్నాయి. ఆమే మోకాళ్ల బెడ్డుకు అనుకొని ఉండడంతో పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నిమితం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతురాలిని తరలించినట్లు తెలిసింది.

## అన్నదమ్ముల మధ్య భూతగాదాలతో ఒకరి హత్య

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండలం మద్దుట్ల గ్రామంలో బుధవారం అన్నదమ్ముల మధ్య ఏర్పడ్డ భూతగాదాలతో ఒకరు దారుణ హత్యకు గురైన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బర్ల చిన్న మల్లయ్య సోదరుడు ఎర్రయ్య మధ్య గత కొంతకాలంగా ఏర్పడ్డ భూతగాదాలు ఉండగా పలుమార్లు పంచాయతీలు కూడా పెట్టుకున్నారు. కాగా చిన్న మల్లయ్య బుధవారం మధ్యాహ్నం పొలం వద్ద పనులు చేస్తుండగా బర్ల గంగారెడ్డి, ఎర్రయ్యలు గొడవ పడ్డారు. ఈ క్రమంలో చిన్న మల్లయ్య పై పొలం వద్ద గల పశువుల పాక సమీపంలో గొడ్డలితో దాడి చేయగా తలకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సంఘటన స్థలానికి మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐ అశోక్, కుమారస్వామి, సతీష్ లు వెళ్ళి విచారణ చేపట్టారు. మృతుడి భార్య మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బర్ల గంగారెడ్డి, ఎర్రయ్య లపై కేసు నమోదు చేసినట్లు మల్యాల ఎస్ఐ అశోక్ తెలిపారు.

## రామన్నపేటలో తాళం వేసిన ఇంట్లో చోరీ

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండలం రామన్నపేటలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. కోరుట్ల స్రవంతి అనే మహిళ గత మూడు రోజుల క్రితం తన తల్లిదండ్రుల స్వగ్రామం కొండాపూర్ కు వెళ్ళి బుధవారం ఇంటికి వచ్చి చూడగానే ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లో బీరువా ను తెరిచి అందులో 2 తులాల 4 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు రూ. 4వేలు దొంగతనానికి గురైనట్లు పోలీసులు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మల్యాల సిఐ కోటేశ్వర్, ఎస్ఐ అశోక్ సంఘటన స్థలానికి వెళ్ళి పరిశీలించి డాగ్ స్క్వాడ్ ను రంగంలో దింపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## తాటిచెట్టుపై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్భాపూర్ గ్రామానికి చెందిన అగ్గి భాస్కర్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా బుధవారం గ్రామ శివార్లో గల తాటివనంలో తాటిచెట్టు ఎక్కుతు ఒడగా ప్రమాదవశాత్తు జారీ పడగా తీవ్ర గాయాలు కాగా గమనించిన తోటి కార్మికులు చికిత్స నిమిత్తం ప్రభు త్వ ఆసుపత్రికి తరలించారు. బాధితున్ని ఆదుకోవాలని గౌడ కులస్థులు ప్రభుత్వాన్ని కోరార

## భారీ వర్షాలతో నిండిన చెరువులు, కుంటలు, వాగులు, వంకలు

వీణవంక, ప్రభాత వార్త:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువులు, కుంటలు నిండగా, వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. దీంతో రైతులు పొలాల్లో వరి నాట్లు వేస్తున్నారు. కురుస్తున్న వర్షాలతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

**-ప్రాణ నష్టం జరగకుండా చూడాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :





వర్షాల వలన జిల్లాలో ఏ ఒక్క ప్రాణ నష్టం వాటిల్లకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష అన్నారు.రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతి కుమారి,రాష్ట్ర అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లు,ఎస్పీలతో బుధవారం సాయంత్రం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా టెలీ కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా గ్రామాలు,పట్టణాల్లో విస్తృత టామ్ టామ్ నిర్వహించాలని పంచాయతీ,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.జిల్లాలో ప్రాణ నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు.చెరువులు,కుంటల్లో,నీటి నిల్వ లను ఎప్పటికప్పుడు పర్యవే క్షించాలని, నీటి ప్రవాహం పెరిగిన వ్పుడు ఆయా ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు.రోడ్లు,వంతెనలు,తక్కువ ఎత్తు గల కల్వర్టు ప్రాంతాలలో వర్షం నీటి ప్రవాహాలను పరిశీలిస్తూ,అధిక నీటి ప్రవాహంలో ఎవరు కూడా వెళ్ళకుండా ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. గ్రామస్థాయిలో పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించాలని,ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని అన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి అందులో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.విద్యుత్ పోల్స్,వైర్లు,లూజ్ వైర్లను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఇళ్లలో షార్ట్ సర్క్యూట్ జరుగకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు.వ్యవసాయ పనులకు వెళ్లేవారికి తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా తెలియపరచాలని అన్నారు.రానున్న రెండు,మూడు రోజుల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల మేరకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే తప్ప ఎవరూ కూడా బయటికి రావద్దని తెలియపరిచారు.విద్యా సంస్థలు,వసతి గృహాలలోని విద్యార్థులు,వ్యాధుల బారిన పడకుండా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.వర్షాల వలన దోమలు,వ్యాప్తి చెందే అవకాశం ఉంటుందని, నిరంతర శానిటేషన్ నిర్వహిం చాలని, డెంగ్యూ,మలేరియా,వంటి వ్యాధులు ప్రబల కుండా పనులు చేపట్టాలని అన్నారు.ప్రతి ఒక్కరు వేడిచేసి చల్లార్చిన నీటిని వడపోసి తాగాలని అన్నారు.వర్షాల వలన ఏమైనా సహకారం,సమాచారాన్ని తెలుసుకునేం దుకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్ 08724-222557 ను సంప్రదించాలని తెలిపారు.ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని,గ్రామాల్లోని లోతట్టు,నీటి పరివాహక ప్రాంతాలలో గస్తీ ఉంటుందని తెలిపారు.తక్షణ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీవోలు నర్సింహమూర్తి, రాజేశ్వర్,డిఆర్‌డిఓ లక్ష్మినారాయణ,డిపిఓ దేవరాజ్,ఇరిగేషన్ ఎస్ఈ అశోక్,పంచాయతీ, రోడ్లు,భవనాలు,ఇరిగేషన్ ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తక్కళ్లపల్లి -సిరికొండ మధ్యలో వాగుపై 2016సంవత్సరంలో వంతెన నిర్మాణ ప్రారంభించామని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు పూర్తి కాలేవని, బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ జడ్పీ చైర్మెన్ తుల ఉమ అన్నారు. ప్రజలకు, ప్రయాణీకులకు, రైతులకు, విద్యార్థులకు మండల కేంద్రానికి పనుల నిమిత్తం వెళ్లడానికి ఇబ్బందిగా మారిందని, ఈ బ్రిడ్జి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అల్లాడి రమేష్, శ్రీరాముల ప్రకాష్, మెలిగే శ్రీను, దాసరి జలేందర్, వినయ్, ఇక్బాల్, రవి, లింగారెడ్డి, జైపాల్, లింబాద్రి, ప్రకాష్, జగన్, గంగారెడ్డి, వెంకటరాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్గిల్ దివాస్ కార్యక్రమం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కార్గిల్ చౌరస్తా వద్ద కోరుట్ల బీజేపీయం అధ్యక్షుడు కలాల సాయిచంద ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ దేశానికి జవాన్లు వెన్నుముకని దేశాన్ని కబలించడానికి వచ్చిన శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా వీరోచితంగా పోరాడి వీర మరణం పొందిన 527మంది జవాన్లను స్మరించుకుంటూ వాళ్లకు నివాళులర్పిం చామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్, అధికార ప్రతినిధి సుదవేని మహేష్, పోతుగంటి శ్రీనివాస్, పీసరి నర్సయ్య, పెండెం గణేష్, బండారి వెంకటి, పంచరి విజయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...

కోరుట్ల : కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవం సందర్భంగా కోరుట్ల లయన్స్ క్లబ్, కోరుట్ల కోటి నవదుర్గ ఆధ్వర్యంలో స్థానిక కార్గిల్ చౌక్‌లో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు గుజ్జేటి శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వనపర్తి చంద్రమోహన్, కుందారపు మహేందర్, వనపర్తి రమ్య, కుందారపు ప్రేమలత, నాయకులు అనంతకృష్ణ ప్రసాద్, రాధిక, ఆడెపు మధు, సురేష్, ఉషాకిరన్, పోతని ప్రవీణ్, నారాయణగౌడ , రఘునందన్, రమేష్,మహేష్, జీవన్‌రెడ్డి, రవీందర్, కవిత, కమల, వందన, రమ, శ్రీలత, భారతి, హిమబిందు, వందన తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని బొమ్మెన, పోతారం గ్రామాల్లో రాజన్న సిరిసిల్ల డీసీసీ అధ్యక్షుడు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఓబులాపురం తుక్కన్న తల్లి ఎల్లవ్వ, పోతారం మాజీ సర్పంచ్ ముస్కామ్ నిర్మల భర్త ముస్కామ్ సత్యనారాయణలు ఇటీవల మరణించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు అల్లూరి దేవారెడ్డి, పులి శిరీష, లింగాగౌడ్, సత్యనారాయణ, గంగాధర్, తిరుపతిరెడ్డి, జీవన్‌రెడ్డి, సత్యనారాయణ, నర్సయ్య, రాజరెడ్డి తదితరులున్నారు.

## గడప గడపకు సంజయ్‌కుమార్

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్వకుంట్ల సంజయ్‌కుమార్ గడపగడపకు సంజయ్‌కుమార్ కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని 28వ వార్డులో వర్షాన్ని లెక్కచేయకుండా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, సమస్య సాధనకు కృషి చేస్తున్నాడు. సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, నాయకులు బట్టు సునీల్‌తో పాటూ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓదెల మండల ప్రజలు వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో కురుస్తున్న అకాల వర్షానికి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ కె. రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో తహశీల్దార్ కె. రమేష్ మాట్లాడుతూ... మండలంలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమై చెరువులు, కుంటలు, అలుగులు పడినందున పొలాల వద్దకు వెళ్ళేటప్పుడు రైతులు జాగ్రత్తగా వెళ్ళాలని గ్రామాలలో కురుస్తున్న అకాల వర్షానికి పాత ఇండ్లలో నివాసం ఉంటున్న వ్యక్తులు ఎవరు ఉండకూడదని ఇండ్లు పడిపోయే ప్రమాదం జరిగే పరిస్థితులు ఉన్నందున ఎవరు ఉండకూడదని ఇండ్లు కూలిపోతే మా దృష్టికి తీసుకురావాలని, అకాల వర్షానికి సిజనల్ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ప్రమాదాలు జరిగిన వెంటనే మాకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

## ముంపునకు గురైన కుటుంబానికి బియ్యం పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం జెన్ కో ప్లాంట్ యాష్ కట్ట తెగి నీట మునిగిన సుభాష్ నగర్, మోయిన్ నగర్‌లో వంద కుటుంబాలకు 10 కిలోల చొప్పున రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ బియ్యం పంపించగా, రామగుండం డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు బుధవారం పంపిణీ చేశారు. రామగుండం నియోజక వర్గంలో ఎవరికి ఆపద వచ్చిన నేనున్నా నంటూ ఆపత్కాలంలో ఆపద్బాంధవుడు లాగా ప్రజలకు అభయ హస్తం అందిస్తూ, ప్రజలకు ధైర్యంగా, భరోసా రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు శంకర్ గౌడ్, ఆనంద్ వీరలాల్, శంకర్, చందు తదితరులున్నారు.

# జగిత్యాల వార్త

# దంచికొడుతున్న వర్షాలు...జలమయం అయిన కాలనీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో కుండపోతగా వర్షాలు కురుస్తున్నాయి. ఏకదాటిగా కురుస్తున్న వర్షాలతో గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం తడిసి ముద్దయ్యింది. పారిశ్రామిక ప్రాంతంలోని కొన్ని లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. నడుము లోతు నీళ్ల కాలనీల్లో చేరుకొని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై నీరు ఎక్కడికక్కడ చేరుకొని రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది.

### జలదిగ్బంధంలో ఉన్న ప్రజలకు అండగా ఉంటా

### - కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

భారీ వర్షాలతో పారిశ్రామిక ప్రాంతంలో లోతట్టు ప్రాంతాలు జలమయమై ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఆ ప్రాంతానికి చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాల్సిన కనీస బాధ్యతను మరిచి పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం సిగ్గు చేటని విమర్శించారు. కలెక్టర్, ఉన్నతాధికారులతో పరిస్థితిపై వివరిస్తూ, బాధితులకు తక్షణమే లక్ష రూపాయల సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు.

## గోదావరి తీరాన పందుల స్వైర విహారం

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి క్షేత్రంలోని గోదావరి తీరాన పందులు గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తుండగా,గోదావరిలో స్నానం ఆచరించే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతు న్నారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంతో గోదావరి నది ప్రవాహం పెరిగింది.నది ప్రవాహం సంతోషిమాత ఆలయం ముందు ఉన్న మెట్ల వరకు రావడంతో భక్తులు అదే మెట్ల వద్ద స్నానం ఆచరిస్తున్నారు.స్నానం ఆచరించడానికి సౌకర్యంగా ఉన్న కొద్ది ప్రదేశంలోని పందులు గుంపులు గుంపులుగా తిరుగుతుండడంతో కొందరు భక్తులు స్నానం చేయకుండానే తిరిగి వెళ్తున్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గోదావరి తీరాన పందులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## పండ్ల తోటల పెంపకంపై అవగాహన

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామంలో ఉద్యానవన పండ్ల తోటల పెంపకం గూర్చి గ్రామంలో పొలాల వద్దకు వెళుతూ రైతులకు అవగాహన కలిస్తూ,ఆసక్తి గల రైతుల వివరాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్ర ప్రవీణ్‌గౌడ్,ఎంపిటిసి బన్నెల మమతశంకర్,ఏపియం వి.గంగాధర్,కార్యదర్శి శ్రీనివాస్,ఏఈవో రమ్య,వివిఏ జల,రైతులు,మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డివైఎస్‌వో (ఫాక్)గా ఫిజికల్ డైరెక్టర్ రవికుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా యువజన,క్రీడల అభివృద్ధి అధికారి ఎఫ్ఏసిగా జగిత్యాల ఎస్‌కెఎన్ఆర్ డిగ్రీ కళాశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ రవికుమార్‌ని జిల్లా కలెక్టర్ బుధవారం నియమించారు.ఈ సందర్భంగా డివైఎస్ఓగా నియమించినందుకు కలెక్టర్‌ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని వ్యాయామ ఉపాధ్యాయులు,వివిధ క్రీడ సంఘాల బాధ్యులను,క్రీడాకారులు అందరి సహాయ సహకారాలు తీసుకొని జిల్లా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

## ఆటో యూనియన్ నూతననియామకం

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి లక్ష్మీనరసింహా స్వామి ఆటో యూనియన్ అధ్యక్షుడిని బుధవారం ఎన్నుకోగా గాడిచర్ల తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.అలాగే



గౌరవ అధ్యక్షులుగా గరిగె శంకర్‌ను నియమించారు.నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షుడిని,గౌరవ అధ్యక్షుడిని యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మంత్రిని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

హైదరాబాద్‌లోని డా.బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో బుధవారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కలిసి జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధి పనులపై చర్చించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

## నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి

### జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి ఎస్.సుధీర్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జిల్లాలో సెర్ప్ ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను సిబ్బంది చేరుకునేలా కృషి చేసి జిల్లాను ముందజంలో ఉంచాలని అందుకోసం గ్రామ సమా ఖ్యలు కూడా సహకారం అందించాలని జిల్లా సెర్ప్ అదనపు ప్రాజెక్టు అధికారి శ్రీకార్ సుధీర్ అన్నారు.బుధవారం ఆయన జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో రూరల్,అర్బన్ మండలాల మండల మహిళ సమాఖ్యల సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెర్ప్ కార్యాలయాలతో పాటు జిల్లాలో ఇతర శాఖల సమన్వయంతో ఉద్యానవన శాఖ,ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం,డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుపై గ్రామాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ ధరఖాస్తులు సంబంధిత గ్రామ పంచాయతీల్లో ఇచ్చేలా చూడాలని అన్నారు.మహిళ సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలు,స్త్రీనిధి రుణాలు,ఎంటర్‌ప్రైజెస్ ఏర్పాటు,ఫుడ్ ప్రాసెస్ యూనిట్ల ఏర్పాటు గూర్చి సభ్యులకు తెలియజేయడం జరిగింది.ఈ



సమావేశంలో స్త్రీనిధి ఆర్‌యం ఆనందరావు,స్టేట్ సెర్ప్ పియం.వెంకట్,స్టేట్ డియంజి స్వామి,జిల్లా డియం జి.దేవయ్య,సిసిలు విద్యాసాగర్, గంగారాం, రవీందర్,సంతోష్,రాజేందర్,స్త్రీనిధి అసిస్టెంట్ మేనేజర్లు రాణి,సాహిత్య,రెండు మండల సమాఖ్య అధ్యక్షురాలు భవాని, లావణ్య,అన్ని గ్రామ సమాఖ్య అధ్యక్షురాళ్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు పూర్తి రీయంబర్స్‌మెంట్ హర్షణీయం

### రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాల,ప్రభాతవార్త :



దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థలైన ఐఐటీ,ఐఐఎం,సెంట్రల్ యూనివర్సిటీలు సహా 200కు పైగా విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందిన బిసి విద్యార్థులకు మొత్తం ఫీజు చెల్లింపుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని టిబిసి జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రహ్మణవాడలో బిసి జెఎసి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.దీంతో రాష్ట్ర,జాతీయ అంతర్జాతీయ స్థాయిలో బిసి విద్యార్థులకు పూర్తిఫీజు చెల్లిస్తున్న ఎకయిన ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమన్నారు.ఇది వరకే విదేశాల్లో విద్యాభ్యాసం కోసం వెళ్లిన బడుగు,బలహీన వర్గాల విద్యార్థులకు రూ.20 లక్షల చొప్పున ఓవర్సీస్ స్కాలర్‌షిప్ చెల్లిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణనే ఇలాంటి సాయం దేశంలో గతంలో,ప్రస్తుతం ఏ ముఖ్యమంత్రి చేయడం లేదన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచే ఈ పథకం అమలుకు ఏడాదికి రూ.150 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయడానికి పూనుకోవడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు మా టిబిసి జెఎసి తరఫున హరి అశోక్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారి విజయ్,ఉపాధ్యాక్షుడు సింగం భాస్కర్,జిల్లా మహిళా అధ్యక్షురాలు కస్తూరి శ్రీమంజరి,యువజన అధ్యక్షుడు కూసరి అనిల్‌కుమార్,మున్సిపల్ కౌన్సిలర్స్ ఫోరం అధ్యక్షుడు పంబాల రామ్‌కుమార్,ఉద్యోగుల జిల్లా సంఘం అధ్యక్షుడు కృష్ణతదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా వ్యాపార సంస్థల బంద్

ముస్తాబాద్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె కారణంగా బుధవారం పట్టణ బంద్‌కు పిలుపునివ్వడంతో మండల కేంద్రంలో బంద్ నిర్వహించారు. ఇరవై రోజులుగా కార్మికులటు సమ్మె చేస్తుండటంతో మండలంలో ఎక్కడికక్కడ చెత్త పేరుపోయి, డ్రైనేజీలు నిండిపోయి దుర్వాసన వెద జల్లుతున్న కార్మికుల సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడంతో కార్మికులకు మద్దతుగా వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించారు. వర్షాల కారణంగా ప్రభుత్వం విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడంతో మండల కేంద్రం నిర్మానుష్యంగా మారింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎస్ఐ శేఖర్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది బంద్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగాపంచాయతీ కార్మిక నాయకులు మాట్లాడుతూ రెక్కాడితే గానీ డొక్కాడని పరిస్థితుల్లో కార్మిక కుటుంబాలున్నాయని, అయిన ఇరవై రోజులుగా సమ్మె చేస్తున్నామంటే మా బాధలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికేనని, ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

### – రామగుండం సిపి రెమా రాజేశ్వరీ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం కమీషనరేట్ పరిధిలోని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని రామగుండం సిపి రెమా రాజేశ్వరీ ఒక ప్రకటనలో సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే, స్థానిక పోలీసు అధికారులకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందాలని తెలిపారు. అధికారుల సూచనలు పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





# మెటుపల్లి వార్త

## నాటిన మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయాలి

**-మున్సిపల్ కమీషనర్ జగదీశ్వర్‌గౌడ్**

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని హరితహారం సిబ్బందిని మున్సిపల్ కమీషనర్ జగదీ శ్వర్‌గౌడ్ ఆదేశించారు. ము న్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ ఆదేశాల మేరకు పట్టణంలోని నేషనల్ హైవే నుండి వెటర్నిటి కాలేజి వరకు నాటిన మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేయడాన్ని మున్సిపల్ కమీషనర్ బుధవారం పరిశీలించారు. ఈ మేరకు కమీషనర్ మాట్లాడుతూ నాటిన మొక్కలకు ప్రతిరోజు నీరు అందించి మొక్కల చుట్టూ సాసరింగ్ చేయాలని తెలిపారు. మొక్కలను సంరక్షించి కాపాడితే స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో మనం ఆరోగ్యవంతంగా జీవించవచ్చన్నారు. డివైడర్‌పై నాటిన మొక్కలకు కటింగ్ చేస్తూ సర్వంగా సుందరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ముజిబ్, హరితహారం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది మృతి పట్ల మెట్‌పల్లి బార్ అసోసియేషన్ సంతాపం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ధర్మపురి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, న్యాయవాది సత్యనారాయణ మృతి పట్ల మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఘన నివాళులర్పించారు. ఈమేరకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి మాట్లాడుతూ మృతి చెందిన న్యాయవాది సత్యనారాయణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, న్యాయవాదులు వెంకట్‌నర్సయ్య, భానుమూర్తి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణుల ఆర్థికంగా ఆదుకోవాలి

**- బ్రాహ్మణ సంఘం నేత శ్రీనివాస్ డిమాండ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాజకీయంగా, ఆర్థికంగా, సంక్షేమ పథకాల అమలు పరంగా వివక్షకు లోనవుతున్న పేద బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని బ్రాహ్మణ సంఘం నాయకులు వెల్లంపల్లి శ్రీనివాస రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 40లక్షల బ్రాహ్మణ జనాభా ఉందని, దాదాపు సగం మంది పేదరికంతో బాధ పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పురోహితం తప్ప, వేరే పని చేయలేక, ఎవరిని చేయిచాచి యాచించ లేక సతమతం అవుతున్నారని వాపోయారు. మరో వైపు బ్రాహ్మణుల్లో రాజకీయ చైతన్యం కూడా లేదని, అడపా దడపా ఆయా ప్రభుత్వాలు ఇచ్చే నామినేటెడ్ పదవులు మినహాయిస్తే, చట్ట సభల్లో అవకాశాలు అరుదుగా లభిస్తున్నాయని అన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు తమ జాతికి చెందిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అదేవిధంగా బ్రాహ్మణ బంధు ప్రకటించి, అర్హత గల ప్రతీ ఒక్కరికి 10లక్షల రూపాయలు, డబుల్ బెడ్ రూం ఇళ్లు అందించాలని అన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఉపాధి హామీ కింద ఇస్తున్న ఇంటర్వ్యూల్లో ఎంపికైన వారికి నిధులును వెంటనే విడుదల చేయాలని అన్నారు. బిసిలకు, మైనారిటీలకు ఆర్థిక సమాయం అందిస్తున్నట్లుగానే బ్రాహ్మణులకు కూడా పది లక్షల రూపాయలు ఆర్థిక సమాయం చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ త్రిభాషా శతావధాన పృచ్ఛకునిగా పద్యకవి వెంకట్ ఎంపిక

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ప్రముఖ వాఖ్యత, పద్యకవి, మల్లినాథసూరి కళాపీఠం జాతీయ కార్యనిర్వహక కళాపీఠం , జాతీయ కార్యనిర్వహక అధ్యక్షుడు, మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన సంస్కృతోపన్యాసకులు బి.వెంకట్ జాతీయ త్రిభాషా శతావధాన పృచ్ఛకునిగా ఎంపికయ్యారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూర్‌లో గల శంకరమఠములో 28,29,30వ తేదిలలో జరిగే త్రిభాషా మహా సహస్రావధాని బ్రహ్మశ్రీ పద్దిపర్తి పద్మాకర్ శతావధాన పృచ్ఛకునిగా ఆయన ఎంపికయ్యారు. భారతదేశములోని వివిధ ప్రాంతాల నుండి 100 మంది పృచ్ఛకులు పాల్గొనుండగా వారిలో తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా నుండి ఒక్కరే ఎంపిక కావడం విశేషం, వెంకట్ సమస్యాపురణం, దత్తపది, మొదలగు అవధాని సాహిత్య ప్రక్రియల్లో పాల్గొని అవధానిని ప్రశ్నించనున్నారు. కాగా గతములో 1994 నుండి వెంకట్ 5 వేలకు పైగా జాతీయ, అంతర్జాతీయ సాహిత్య సభా కార్యక్రమాలకు వాఖ్యాతగా రాణించారు. సంస్కృతభాషా ప్రచారం సమితి ద్వారా 18లక్షలకు పైగా బాలబాలికలకు, యువతియువకులకు ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో వారికి ఉచితంగా సంస్కృతభారతి, శ్రీమద్భగవద్గీతా పరీక్షల కోసం ఉచితంగా శిక్షణను ఇచ్చారు. 6వేలకు పైగా సంస్కృతిక, అధ్యాత్మిక, సాహిత్య, సాంస్కృతిక, కళా సభా కార్యక్రమాలను స్వచ్ఛందంగా నిర్వహించారు. గత 29 సం.లుగా భారతదేశములోని వివిధ క్షేత్రాల్లో , ప్రాంతాల్లో జరిగిన అనేకమైన సభల్లో పాల్గొన్నారు. నిర్మలభారతి, కవియాత్ర సంస్థలకు ప్రధాన కార్యదర్శిగా రాష్ట్ర సేవలను అందించారు. ప్రభుత్వపరమైన కార్యక్రమాలకు వ్యాఖ్యానమును చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ద్వారా తెలుగు భాషపై , సనాతన ధార్మిక విజ్ఞాన ధర్మపరిచయం, ధర్మప్రవేశిక పరీక్షలకు 30 వేల మంది బాలబాలికలకు ఉచితంగా శిక్షణను ఇచ్చారు. 2012 నుండి శుభప్రదం వేసవి శిక్షణ శిబిరంలో 8 వేల మంది విద్యార్థిని విద్యార్థులకు హైదరాబాద్‌లో శిక్షణను ఇచ్చారు. జాతీయ పృచ్ఛక పురస్కారాలు, రాష్ట్ర తెలుగు సాహిత్యం పురస్కారాలు, సంస్కృత భాషా ఉత్తమ ప్రచారక్ అవార్డులు, శ్రీవారి వెండి పతకాలు, ఉగాది పురస్కారాలు, భగవద్గీతా పురస్కారాలు, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు, ఆచార్య జయశంకర్ సార్ సాహిత్య అవార్డు ఇలా జాతీయ, అంతర్జాతీయ, జిల్లా స్థాయి అవార్డులు 699 దాకా ఇప్పటి వరకు పొందారు. కాగా ప్రిన్సిపాల్ విద్యాసాగర్, అధ్యాపక బృందం, కవులు వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## చెరువును తలపించేలా మారిన పెద్దపల్లి బస్టాండ్

**- సిపిఐఎం జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



చెరువును తలపిస్తున్న బస్టాండ్‌కు మరమ్మత్తులు చేపట్టాలని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద వరద నీటిలో నిలబడి సిపిఐఎం పార్టీ నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో వర్షం కారణంగా చెరువులాగా మారిన, పెద్దపల్లి బస్టాండ్‌ను డిపోగా మారుస్తాం అని హామీలు ఇచ్చిన నాయకులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కాలం గడుపుతున్నారని అన్నారు. సామాన్య ప్రజలు ప్రధాన రవాణాగా ఆర్టీసీ ఉందని, అలాంటి బస్టాండ్ మరమ్మత్తులు కూడా ప్రభుత్వం చేయకపోవడం సిగ్గు చేటని, దశాబ్ది ఉత్సవాల పేరిట కొన్ని కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి ప్రభుత్వం ప్రజలకు ఉపయోగ కరమైన బస్టాండ్‌కు మరమ్మత్తులు చేసి బాగు చేయకపోవడంసరైంది కాదని అన్నారు. సంవత్సరానికి రెండు సార్లు ఆర్టీసీ ఛార్జీలు పెంచడంలో చూపించిన శ్రద్ధ అదే ఆర్టీసీ బస్టాండ్లను బాగు చేయడంలో చూపించక పోవడం సరైంది కాదని, పేద ప్రజలు ఎక్కువగా ఉపయోగించుకునే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్టీసీ కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్టీసీ బస్టాండ్‌ను బాగు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. నిరసనలో నాయకులు సీపల్లి రవీందర్, ఎస్.దిలీప్, జిల్లాల ప్రశాంత్, కుమ్మరి నవీన్, శివాజీ తదితరులున్నారు.

## కవితను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను హైదరాబాద్‌లోని బంజర హిల్స్ నివాసంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నిజామా బాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి పూలబొకే అందజేశారు.

## బదిలీపై వెళ్తున్న కలెక్టర్ కర్ణన్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్ జిల్లా కలెక్ట ర్‌గా ఆర్,వి. కర్ణన్ బాధ్య తలు చేపట్టి బదిలీలో భా గంగా నల్గొండ జిల్లాకు వెళ్తు న్నారు. బు ధవారం మాన కొండూర్ మా జీ ఎమ్మె ల్యే ఆరెపల్లి మోహన్ కలెక్టర్ ప్రియాంక కర్ణన్‌కు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## 31వ సారి రక్తదానం చేసిన మానవత్వం చాటుకున్న వెకే ఫౌండేషన్ కార్యదర్శి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

31వ సారి రక్తదానం చేసిన మానవత్వం చాటుకున్నాడు వెకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్. గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దేవమ్మకు అత్యవసరంగా బి పాజిటివ్ బ్లడ్ కావాలని వైకే ఫౌండేషన్ సంస్థకు సమాచారం ఇవ్వగా, స్పందించిన వైకే ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ నేరుగా వెళ్లి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదాతకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలుపగా, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కండెం సురేష్, సభ్యులు అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సేవలు మరువలేనివి

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉద్యోగుల సేవలు మరువలేనివని టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు అన్నారు. బుధవారం మానకొండూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో అటేండర్ జేరిపోతుల శకుంతల ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని శకుంతలకు పూలమాల శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిషాని రామచంద్రం, ఉపసర్పంచ్ కిన్నెర సతీష్, జేరిపోతుల సునీల్, వార్డు సభ్యుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యను పరిష్కరించాలని వాటర్ ట్యాంక్ ఎక్కిన రైతు

**-పోలీస్‌లు నచ్చజెప్పడంతో కిందకు దిగిన బాధిత రైతు**



కోనరావుపేట,ప్రభాతవార్త

భూ సమస్యను పరిష్కరించాలంటూ ఓ రైతు వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేసిన ఘటన కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీస్‌లు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డం దేవయ్య అనే రైతుకు గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. పట్టాకు ఉన్న భూమి మొఖా మీద లేకపోవడంతో రెవెన్యూ అధికారులకు తమ సమస్యను పరిష్కరించా లంటూ పలు మార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదు. తనకున్న భూమి కంటే ఎకరం భూమి లేకపోవడంతో సర్వేయర్‌కు ఫీజ్ కట్టి, భూమిని సర్వేచేయించాడు. కాగా తన ఎకరం భూమి పక్కన ఉన్న వారిలో ఉన్నదని చూపడంతో, గత మూప్పై ఏళ్లుగా తాను ఈ భూమిని సాగు చేసుకుంటున్నాని గడ్డం దేవయ్యతో వాగ్వాదానికి దిగాడు. అంతేకాకుండా భూమిని ట్రాక్టర్‌తో దున్నించే ప్రయత్నం చేయగా, గడ్డం దేవయ్య ట్రాక్టర్‌ను అడ్డుకోవడంతో ఇరువురు మధ్య గోడవకు దారి తీసింది. దీంతో తన భూ సమస్యను పరిష్కరించాలంటూ గ్రామ శివారులో గల వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన వ్యక్తం చేశాడు. కాగా కొంతా సేపు గ్రామంలో ఉత్కంఠ నెలకొంది. విషయం తెలుసుకున్న ఎస్సై అంజనేయులు తన సిబ్బందితో ఘటన స్థలానికి చేరుకోని దేవయ్యకు నచ్చజేప్పి కిందకు దించారు. అన్యాయం జరిగితే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని, ఇలాంటి ఘటనలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని ఎస్సై అంజనేయులు పేర్కొన్నారు.

# దారి ఇలా... పోయేది ఎలా ?

**- దరియాపూర్ దళిత వాడల్లో అధ్వాన్నంగా రోడ్ల పరిస్థితి**

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**



ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలోని దళిత వాడకు వెళ్లే మార్గం కురుస్తున్న వర్షాలతో పూర్తిగా బురదమయంగా మారింది. గత కొన్ని రోజులగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ఈ మార్గం పూర్తిగా బురద మయం అయ్యింది. గ్రామానికి చెందిన దళితులు ఈ మార్గం గుండానే కాలనీకి వెళ్తుంటారు. అయితే వర్షాలతో పూర్తిగా బురద మయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాహనాలు తీసుకెళ్లాలంటే ఆ బురదలోనే దిగబడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు రోడ్డు వేయాలని మొర పెట్టుకున్న పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణం చేపట్టాలని దళిత వాడ ప్రజలు కోరుతున్నారు.

## 21వ రోజుకు చేరిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

ముత్తారం, ప్రభాతవార్త.



గ్రామ పంచాయతీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా భారీ వర్షంలో సైతం పంచాయతీ కార్మికులు సమ్మెలో భాగంగా ఎంపిడిఓ కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. 19వేల రూపాయల వేతనం చెల్లించాలని, మృతి చెందిన కార్మికునికి కుటుంబానికి 10లక్షల రూపాయల ఎక్ స్‌గ్రేషియా ఇవ్వాలని తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. నిరసనలో మండల కారోబార్ల సంఘం అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్, కారోబార్లు తుంగాని శంకర్, ప్రభాకర్ తదితరులున్నారు.

## శంకర్ నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన కెంగర్ల మల్లయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్ కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, ఆయన కుటుంబాన్ని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య పరామర్శించారు. బుధవారం ధర్మారంలో శంకర్ నాయక్ తల్లి మోతమ్మ దశదిన కర్మ కార్యక్రమాన్ని హాజరై ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయనతోపాటు కార్పొరేటర్లు జివి రాజు, పాముకుంట్ల భాస్కర్, కొలిపాక సుజాత, రాజయ్య, నాయకులు తోట వేణు, మంథని సంపత్, వేముల రాజేందర్, పెరవేర శ్రీనివాస్, గడ్డం తిరుపతి యాదవ్, పాశం శ్రీనివాస్ యాదవ్, యాదగిరి తిరుపతి తదితరులున్నారు.

## కలెక్టర్‌ను కలిసిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



జిల్లా నూతన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహార్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు జిఎం పూల మొక్కను అందజేసి, శుభాకాంక్షలు చెప్పారు. ఓసిపి 3 విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామానికి చెందిన భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ తదితర విషయాలపై చర్చించారు. బొగ్గు అవసరాల దృష్ట్యా గ్రామానికి సంబంధించిన భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి, బొగ్గు ఉత్పత్తికి సహకరించాలని కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ జివి.శ్యామ్‌ప్రసాద్‌ను కూడా జిఎం కలిశారు. పెద్దంపేట గ్రామానికి చెందిన భూసేకరణ విషయాలపై వారికి వివరించారు. జిఎం వెంట సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత ఉన్నారు.

## పదవీ విరమణ పొందుతున్న వారికి ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్న జిఎం ఇఅండ్ఎం సెంట్రల్ వర్క్‌షాప్ ఎల్‌వి.గణపతి రావు, జిఎం ఇఅండ్ఎం సిహెచ్‌పిలు సి.స్వామి నాయుడు, జిఎం ఇఅండ్ఎం డైరెక్టర్ టూ ఇఅండ్ఎం జి.సూర్య కుమార్‌లు, ఆగస్టు నెలాఖరున పదవీ విరమణ పొందనున్న జిఎం ఇఅండ్ ఎం వర్క్‌షాప్స్ ఎన్.నాగేశ్వర రావుకు సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఆత్మీయ సన్మానం చేశారు. జిఎం ఎ.మనోహార్ ముఖ్య అతిథిగా హాజరై వారికి శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపిక అందజేసి సన్మానించి, వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి మధుసూదన్, ఎస్‌ఓటూజిఎం అబ్దుల్ సలీం, వకీలుపల్లి ప్రాజెక్ట్ అధికారి శ్రీనివాస రెడ్డి, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం సివిల్ ధనుంజయ, ఎస్ఇ పర్చేజ్ చంద్ర రాజు, డిప్యూటీ మెనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహిపాల్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఎస్ఇ సిహెచ్‌పి సదానందం, ఎంవిటిసి మెనేజర్ శ్రీ రంగారెడ్డి తదితరులున్నారు




## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 22వార్డు టిఆర్ నగర్‌లో నిరుపేద కుటుంబానికి చెందిన దాసరి వెంకటేశం మరణించగా స్థానిక వార్డు బిఆర్ఎస్ నాయకుడు కల్లూరి మధు వారి కుటుంబాన్ని పరామర్శించి అనంతరం 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల వినూత్న నిరసన

ప్రభాతవార్త ఇల్లంతకుంట:



మండల కేంద్రంలోని రోడ్లను బాగు చేయాలంటూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రోడ్డుపై గల నీటిలో చేపలు పడుతూ వినూత్న నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మానకోండూర్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అంతగిరి వినయ్‌కుమార్ మాట్లాడుతూ నిత్యం వందలాదిమంది ప్రయాణికులు, ప్రజలు వివిధ అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వస్తూపోతుంటారని, చిన్నపాటి వర్షానికే రోడ్లపై నీరు నిలవడంతో గుంతలలో ప్రయాణం చేయడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం రోడ్డుపై గంటపాటు బైఠాయించి స్థానికేతరుడైన ఎమ్మెల్యే రసమయి రాజీనామా చేయాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు పసుల వెంకటి, అంతగిరి బాలపోచయ్య, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.జమాల్, యువజన కాంగ్రెసన మండల అధ్యక్షుడు ఏర్రోజు సంతోష్, మామిడి నరేష్, రజనికాంత్, మచ్చ రాజేశం, బద్దం ఎల్లారెడ్డి, అన్నాడి సంపత్‌రెడ్డి, బడుగు లింగం, బాబు, ప్రభాకర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, రమణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అడుగుకో గుంత..గజానికో గొయ్యి..

**-గుంతలలో చిక్కుకున్న వాహనాలు**

ప్రభాతవార్త ఇల్లంతకుంట:



మండల కేంద్రంలోని రోడ్లు అడుగుకో గుంత.. గజానికో గొయ్యిలా అధ్వానంగా మారా యని ప్రజలు మం డిపడు తున్నారు. బుధవారం వివేకా నంద చౌరస్తలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు రోడ్డుపై బైఠాయిం చగా, అక్కడకు వచ్చిన పోలీసు ఇన్నోవా వాహనం గుంతలో చిక్కుకుంది. మరోక కారు బైపాస్ రోడ్డులో నీటీలోని గుంత ఏర్పడకుండా ఉండడంతో గుంతలో పడింది. దీంతో అక్కడున్న స్థానికులు పోలీస్ వాహనాన్ని, కారును మయటకు తీశారు.


జగిత్యాల పట్టణం, ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలో ఇళ్ళలోకి చేరిన వరదనీరు


జేరిపూర్, ప్రభాతవార్త: రోళ్ళ వాగు వంతెనపై పొంగిపొర్లుతున్న వరద నీరు


చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలంలో మునిగిన పంట పొలాలు


మంథని, ప్రభాతవార్త: నీట మునిగిన మంథని - ఖమ్మంపల్లి రోడ్


పరవళ్లు తొక్కుతున్న ఎగువ మానేరు ప్రాజెక్టు


జగిత్యాల పట్టణం, ప్రభాతవార్త: జగిత్యాల పట్టణంలో వరదనీరు

# కుండపోత వాన

- ముసురులో.. ఉసూరుమంటున్న మూగజీవాలు
- మట్లమీదుకెల్లి విడవడంలేదు... కాళ్లుసల్లడం లేదు
- ఐదు రోజులుగా ఎడతెరపిలేని వర్షాలు

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఒక్కరోజు మనకు భోజనం లేకపోతనే.. పాణం సొడసొడలు పోతుంది.. అలాంటిది ఎడతెరపిలేకుండా ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు బయటకెళ్ళలేని మూగజీవాలు ఉసూరుమంటున్నాయి. మట్లమీదుకెల్లి పశువులను విడవడంలేదు. మంద నుండి మేతకు బయటకు తీసుకుపోవడం లేకపోవడంతో మూగజీవాల కాళ్ళు నల్లడం లేదు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు చెర్వు, కుంటలు, నిండుకున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కమలాపూర్ మండల కేంద్రంలోని 11వ వార్డులోని ఇండ్లను నీళ్ల చుట్టుముట్టాయి. ఇళ్ల నుండి పశువక్షాదులతో పాటు మనుషులు కూడా అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లడంలేదు. అనలే వర్షకాలం ఆలస్యంగా కురుస్తున్న వర్షాలకు అన్నదాతలు, అటు వునాన పంటలు అంతంతమాత్రం కాగా, వర్షాలతో వరినాట్లు ముందుకు సాగడం లేదు. పచ్చిమేత కోసం పశువులు, గొర్రెలు, మేకలు, ఆరుబయటకు వెళ్లడంలేదు. ఐదు రోజులుగా పశువుల కొట్టాలలో, ఇండ్లలో రైతన్నలు పశువులు, బర్రెలకు ఎండు వరిగడ్డి మాత్రమే మేతగా వేయడం జరుగుతుంది. గొర్రెలు, మేకలు ఐదు రోజులుగా ఎలాంటి మేత లభించక ముసురులో మూగజీవాలు ఉసూరుమంటున్నాయి. ఎడతెరపి లేకుండా వర్షాలకు గ్రామాలలో చెరువులు, కుంటలు, వాగుల వద్ద చిన్న చిన్నగా మత్తలు పడుతుండడంతో మత్స్యకారులు చేపలకు కొదవలేకుండా పట్టుకుంటున్నారు. పదిహేనురోజుల క్రితం మొలిచిన పత్తి చేన్లు లోతట్టు ప్రాంతాలలో నీరు నిలిచి, కొన్ని చోట్ల మునిగిపోగా, మరికొన్ని చోట్ల మొక్కలు ఎర్రబారిపోతున్నాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఇంటి నిర్మాణం పనులతో పాటు ఎలాంటి పనులు ముందుకు సాగడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు వేసవి ఎండల్లో కుతకుత ఉడికిపోయిన జనం, పశువక్షాదులు ఒక్కసారిగా కురుస్తున్న వర్షాలకు ఆతలాకుతలం అవుతున్నారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కువగా ఇక్కట్లకు మూగజీవులు గురవుతున్నాయి. గొర్రెలకు, మేకలకు ఐదు రోజులుగా ఎలాంటి మేత లేకుండా పోయింది.


జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: కమలాపూర్‌లో ఇండ్లలోకి వచ్చిన వరదనీరు


జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: మేతకు వెళ్లలేక ఉసూరుమంటున్న గొర్రెలు


జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: మట్లకు కట్టేసివున్న పశువులు

## కొట్టుకుపోయిన కాజ్‌వేలు

- కురుస్తున్న ముసురు - ప్రజలు అతలాకుతలం
- మూలవాగు పరివాహక ప్రజలకు తప్పని కష్టాలు
- రాకపోకలకు అంతరాయం

**కోనరావుపేట,ప్రభాతవార్త:** కొద్ది రోజులుగా కురుస్తున్న ముసురుతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. ఎడతేరిపి లేకుండా కురుస్తున్న వానలతో మూలవాగు పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. మామిడిపల్లి, బావుసాయిపేట, వట్టిమల్ల గ్రామాల్లో ఉన్న కాజ్‌వేలు మూలవాగు వరద ఉధృతికి కొట్టుకుపోయాయి. ఈ గ్రామాలకు బాహ్య ప్రపంచంతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి వాన కాలంలో ఇలాంటి సంఘటనలు ఎదురు అవుతున్నా ఉన్నతాధికారులు, మండలాధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతోనే ఈ గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో తాత్కాలికంగా వేసిన రోడ్డు మరమ్మతులు సైతం ఈ వానలకు పూర్తిగా కొట్టుకుపోయాయి. నిమ్మపల్లిలోని మూలవాగు ప్రాజెక్ట్ నీటి సామర్థ్యం పూర్తిగా నిండి, నిండూ కుండలా మారింది. దీంతో ప్రాజెక్ట్ మత్తడి నీరు దూకడంతో ఆ వరద తాకిడికి మండలంలో ఉన్న మూడు కాజ్‌వేలు కాస్తా వరదపాలయ్యాయి.ప్రతి సారి వానకాలంలోనే అధికారులు హడావిడి చేసి, తర్వాత పట్టించుకోకపోవడం వల్ల పరివాహక ప్రజలకు వరద కష్టాలు తప్పడం లేదు. మూలవాగు పై శాశ్వతంగా వంతెన నిర్మాణాలను ప్రణాళికలు తయారు చేసి, నిర్మాణాలు చేపడితేనే వద ర కష్టాలు ఈ ప్రజలకు కనుమరుగు అవుతాయి. కేవలం వానకాలం లోనే నామమాత్రంగా చర్యలు చేపట్టి,చేతులు దులువు కుంటు న్నారు. ఇప్పటికైనా శాశ్వత పరిష్కారం మార్గం వైపు చర్యలు తీసుకోవాలని మూలవాగు పరివాహక ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డుపై విరిగిపడ్డ భారీ వృక్షం కొమ్మలు

- తొలగింపజేసిన కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు


**ముత్తారం, ప్రభాతవార్త:** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ నుంచి ఖమ్మంపల్లి వెళ్లే రహదారిలో బర్ల సంజీవ్ ఇంటి వద్ద భారీ వృక్షం కొమ్మలు విరిగి పడ్డాయి. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ అక్కడికి చేరుకొని పరిశీలించారు. విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి కరెంట్ సరఫరా నిలిపివేయించి, జెసిబి సహాయంతో వృక్షం కొమ్మలను అక్కడి నుంచి రహదారి పక్కకు జరిపించారు. సమస్యను తెలియజేయగానే పరిష్కరించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## నర్మాల ఎగువ మానేరు పరవళ్లు

- ప్రాజెక్టును సందర్శించడానికి తరలివెళ్తున్న సందర్శకులు
- ప్రాజెక్టును సందర్శించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** నియోజకవర్గ ప్రజల వరప్రధాయిని నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు పరవళ్లు తొక్కుతుంది. ఐదు రోజులుగా కురుస్తున్న భారి వర్షాలకు గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు బుధవారం పొంగి పొర్లుతుంది. ఎగువన కురుస్తున్న భారి వర్షాలకు ప్రాజెక్టుకు ప్రదాన అధారమైన సిద్దిపేట జిల్లా కూడెల్లి వాగు-కామారెడ్డి జిల్లా పల్వంచ వాగుల ద్వారా వస్తున్న వరద ఉధృతికి ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి మత్తడిపై నుండి పరవళ్లు తొక్కుతుంది. ఎగువ మానేరు ప్రాజెక్టును ఏడవ ఆఖరి నవాబు మీర్‌ఉస్మాన్ ఆలీఖాన్ 1945-51న నిర్మించారు. ప్రాజెక్టు పరిధి కింద 20 వేల ఎకరాలకు సాగునీరందించాలనే లక్ష్యంతో అప్పట్లో ఇక్కడ 1 కోటి 14 లక్షల వ్యయంతో ఇంజనీరింగ్ పాపయ్య ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు కుడి, ఎడమ కాల్వల ద్వారా ప్రాజెక్టు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తారు. 31 ఫీట్ల సామర్థ్యం గల ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి ప్రాజెక్టు రెండు మత్తడుల పైనుండి పొంగి పొర్లుతుంది. పొంగి పొర్లుతున్న మానేరు ప్రాజెక్టును జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ సందర్శించారు. ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి పరవళ్లు తొక్కుతుందని తెలియడంతో ప్రాజెకును సందర్శించడానికి వివిధ గ్రామాల నుండి సందర్శకులు ప్రాజెక్టు వద్దకు తరలివస్తున్నారు.


కథలాపూర్, ప్రభాతవార్త: రాళ్ళ వాగు ప్రాజెక్టుకు జలకళ


జగిత్యాలలో ...




వట్టిమల్లలో మూలవాగు పై ఉన్న కొట్టుకుపోయిన కాజ్‌వే


మామిడిపల్లిలో మూలవాగు పై ఉన్న కొట్టుకుపోయిన కాజ్‌వే


జగిత్యాల పట్టణంలో ...


తిమ్మాపూర్‌లో ...



## కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమయ పాలన పాటిస్తూ, కార్యాలయ సమయంలో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విస్తృతంగా సేవలు అందించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. తనిఖీ సమయంలో కలెక్టర్ ఉద్యోగులతో మాట్లాడుతూ ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు తదితరులున్నారు.

## రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని పనిచేయండి

- బీజేపీ పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ కన్వీనర్లు, కోకన్వీనర్లు, ఇన్చార్జులు, పూర్తి సమయ బాధ్యులు పనిచేయాలని, పార్లమెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ సెగ్మెంట్లలో బీజేపీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దాలని, సంస్థాగత క్షేత్రస్థాయి అంశాలపై దృష్టి సారించాలని బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. బుధవారం కరీంనగర్‌లో పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ సెగ్మెంట్ల ముఖ్య నేతలు, పార్టీ పూర్తి సమయ బాధ్యులతో ముఖ్య సమావేశం జరిగింది. ఆ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఆయా అసెంబ్లీ పరిధిలో బీజేపీని మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర నాయకత్వం తగిన కార్యక్రమాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్ర పిలుపుమేరకు ఆయా కార్యక్రమాలను అసెంబ్లీ పరిధిలో విజయవంతంగా పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఎదుర్కోవడానికి అసెంబ్లీ పరిధిలోని బీజేపీ శ్రేణులను సిద్ధం చేయాలన్నారు. పార్లమెంటు పరిధిలోని అన్ని అసెంబ్లీ కార్యవర్గాలతో ముందు కొనసాగాలన్నారు. అలాగే నరేంద్ర మోడీ రైతులకు ఒకే చోట పలు రకాల మెరుగైన సేవలు అందించడం కొరకు దేశవ్యాప్తంగా గురువారం 27వ తేదీన ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు వర్చువల్‌గా ప్రారంభించి, అనంతరం ప్రసంగిస్తారని తెలిపారు. ప్రతి మండలంలో వివిధ కంపెనీల ఎరువుల దుకాణాలను ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కేంద్రాలు ఎంపిక చేశారని, ఎంపిక చేసిన ఎరువుల దుకాణాల వద్ద దుకాణ యాజమాన్యంవే ఒక టీవీ ఏర్పాటు చేయించి ప్రత్యక్ష ప్రసారం ద్వారా మోడీ ప్రసంగం వీక్షించే ఏర్పాటు చేయాలన్నారు. సమృద్ధి కేంద్రాల వద్దకు రైతులను తరలించాలన్నారు. పార్లమెంట్ కో కన్వీనర్లు ఆడెపు రవీందర్, దశరథ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్లు దుబ్బాల శ్రీనివాస్, మాడ గౌతమ్‌రెడ్డి, మార్త సత్తయ్య, కొల్ల మల్లారెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల జగన్‌రెడ్డి పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జె.అరుణ శ్రీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా నూతన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా జె.అరుణ శ్రీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జె.అరుణ శ్రీ పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా బుధవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించే ముందు సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ తదితరులున్నారు.



# నా దళితజాతికి.. సేవచేసుకునే భాగ్యం సిఎం కేసిఆర్ వల్ల కలిగింది

**-ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన తరా ్వత అన్ని రంగాలలో అనాతికాలంలోనే భారతదేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలవడం... మన రాష్ట్ర ప్రజల సుకృతం.. రాష్ట్రంలో నా దళితజాతికి సేవ చేసుకునే అదృష్టం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాకు కల్పించడంతో నా జన్మధన్యం అయింది. రెండు సంవత్సరాల రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ పదవి నాకు సంతృప్తిని ఇచ్చిందని ఎస్సి కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ బుధవారం ప్రభాతవార్తకు తెలిపారు. 2021 సంవత్సరంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి బిజెపి పార్టీలోకి వెళ్లిన అనంతరం హుజూరాబాద్ నియోజకవర్గం నుండి రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్‌గా యువ నాయకుడు బండ శ్రీనివాస్‌కు జూలై 23, 2021లో తెలంగాణ షెడ్యూల్ కులాల అభివృద్ధి సంస్థ (ఎస్సి కార్పోరేషన్) చైర్మన్‌గా బండ శ్రీనివాస్‌ను కేసిఆర్ నియమించారు. అనంతరం సంవత్సరం గడిచిన తర్వాత 2022లో మరోమారు ఆయన కార్పోరేషన్ చైర్మన్‌గిరి తిరిగి రెన్యూవల్ చేయడంతో రెండు సంవత్సరాల పాటు ఆ పదవిలో కొనసాగారు. హుజూరాబాద్ పట్టణానికి చెందిన బండ శ్రీనివాస్ ఎస్సి సామాజిక వర్గానికి చెందినవాడు. విద్యార్థిదశ నుండి ఎన్నో పదవుల్లో కొనసాగి, రాష్ట్రస్థాయిలో హాకీ ప్లేయర్‌గా రెండు మార్లు ఎంపిటిసిగా గెలుపొందిన వ్యక్తి 2001 నుండి బిఆర్ఎస్ పార్టీ హుజూరాబాద్ మండల అధ్యక్షునిగా, జిల్లా కార్యదర్శిగా పలు హోదాలలో పనిచేసి ముఖ్యమంత్రి కేసిఆర్ మన్ననలను పొందారు.

**కార్పోరేషన్ చైర్మన్‌గిరి నాకు సంతృప్తిని ఇచ్చింది.. బండ**

తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రవ్యాప్తంగా ఎందరో దళిత సోదరులు ఉద్యమంలో విరోచిత పోరాటం చేసినప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నాకు రాష్ట్రస్థాయి చైర్మన్ పదవిని అప్పగించడం, దేశంలో ఎక్కడ లేని విధంగా దళితబంధు పథకాన్ని హుజూరాబాద్ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా తీసుకోవడం, ఆ ప్రాజెక్టులో తన దళితజాతి కోసం సిఎం ఆదేశాల మేరకు పనిచేయడం నాకు సంతృప్తినిచ్చిందని శ్రీనివాస్ తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 18వేల మందికి దళితబంధు పథకం కింద 2వేల కోట్ల రూపాయలు వివిధ రంగాలకు గాను, అందించడం జరిగిందన్నారు. ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా 118 నియోజకవర్గాలలో నియోజకవర్గానికి 1100 మంది చొప్పున ఒక లక్ష మూప్పైవేల మందికి దళితబంధు పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు 17వందల కోట్ల రూపాయలతో అమలు చేయబోతున్నదని బండ శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రంలో దళిత సామాజిక వర్గానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో కూడా అమలు కావడంలేదని, దళితుల పక్షపాతవాది సిఎం కేసిఆరేనని శ్రీనివాస్ అన్నారు. నాకు ఈ సదవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకు ఋణపడి ఉంటాననిబండ శ్రీనివాస్ తెలిపారు. ఈ నెల 23న కార్పోరేషన్ చైర్మన్‌గిరి పదవికాలం ముగియడంతో హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళిత నేతలతో పాటు కరీంనగర్, హైద్రాబాద్, ఇతర జిల్లాల నుండి దళిత సంఘాల నేతలు, దళిత మాజీ శాసనసభ్యులు రాష్ట్ర ఎస్సి కార్పోరేషన్ చైర్మన్‌గిరి కోసం హైద్రాబాద్‌కు తరలివెళ్తున్నట్లు.. ఎవరిస్థాయిలో వారు చైర్మన్‌గిరి దక్కించుకునేందుకు ప్రయ త్నాలను ముమ్మరం చేసినట్లు ప్రభాతవార్తకు తెలియవచ్చింది.

# మృతుని కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేసిన విద్యుత్ శాఖ అధికారులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన చిలుక ప్రశాంత్ (24) అనే యువకుడు గత సంవత్సరం జనవరిలో విద్యుత్ షాక్ తో మృతి చెందగా టిఎస్ ఎన్పిడిసిఎల్ అధికారులు రూ. 5 లక్షల చెక్కును మృతుడి తల్లిదండ్రులకు అందజేశారు. బుధవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి సబ్ స్టేషన్ కార్యాలయంలో కరీంనగర్ జిల్లా కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఏడి ఈ. రాజేందర్ చేతుల మీదుగా ఐదు లక్షల రూపాయల చెక్కును మృతుడి తల్లిదండ్రులు చిలుక కుమారస్వామి కోమల దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విలాసాగర్ గ్రామానికి చెందిన చిలుక ప్రశాంత్ గుంపుల క్రాస్ రోడ్డు వద్ద బిర్యాని సెంటర్ పెట్టుకుని జీవనోపాధి పొందుతూ ఉండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో అక్కడికక్కడే మృతి చెందగా ఆ కుటుంబ పరిస్థితి దయనీయంగా మారిందని చేతికి అందొచ్చిన కొడుకు తమ కళ్ళ ముందే చనిపోవడంతో ఆ కుటుంబం టిఎస్ ఎన్పిడిసిఎల్ ఎండి గోపాల్ రావు ట్రాన్స్ కో ఎండి ప్రభాకర్ రావుల దృష్టికి తీసుకెళ్ళగా ఆ నిరుపేద కుటుంబానికి విద్యుత్ శాఖ నుండి 5 లక్షల రూపాయల చెక్కును అందించి ఆదుకోవడం జరిగిందని ఆయన అన్నారు. మృతుడి తల్లిదండ్రులకు కొడుకు లేని లోటును ఎవరు తీర్చలేనిదని కానీ అధికారులు ఇచ్చిన ఈ చెక్కుతో వారి ఆర్థిక అవసరాలకు ఉపయోగపడతాయని బాధిత కుటుంబానికి అండగా నిలబడిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, విద్యుత్ అధికారులైన ఎస్ఈ, ఏడిఈ, ఏఈ లకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఏడిఈ రాజేందర్ మాట్లాడుతూ... గతంలో ఎప్పుడో రావాల్సిన చెక్కు కొన్ని డాక్యుమెంట్లు మృతుని కుటుంబ సభ్యులు సరైనా సమయంలో అందించక పోవడంతో చెక్కు అందించడం లేట్ అయిందని కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఆధ్వర్యంలో మృతుడి తల్లిదండ్రులకు చెక్కును అందించామని వారి కుటుంబానికి మా విద్యుత్ శాఖ తరపున సంతాపం తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్, ఏడిఈ రాజేందర్, ఏఈ రవీందర్ పాల్గొన్నారు.

# బండి సంజయ్ కి మంత్రి పదవి ఇచ్చి తెలంగాణలో బిజెపి పార్టీకి జోష్ తేవాలి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



కరీంనగర్ ఎంపి బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కి కేంద్ర మంత్రి పదవి ఇచ్చి బిజెపి పార్టీకి జోష్ తీసుకురావాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ని తెలంగాణ రాష్ట్రంలో వారిని పూర్తిస్థాయిలో వాడుకోవాలని ఆ అవకాశాన్ని కేంద్ర నాయకత్వం విధులు అప్పజెప్పాలని, తెలంగాణ పల్లెల్లో నరేంద్ర మోడీ నాయకత్వం బలపరుస్తూ కమలం గుర్తుని పరిచయం చేసిన వ్యక్తి బండి కుమార్ అని అన్నారు. అలాంటి వ్యక్తిని ఇప్పుడు విధులు నుంచి తప్పించడం చాలా బాధగా ఉందని, ఈ క్లిష్ట సమయంలో బిజెపి పార్టీ ముందుకెళ్ళాలంటే నాలుగు స్థంభాల అవసరమని అందులో భాగంగానే బండి సంజయ్ కి కూడా కీలక పదవులు ఇస్తే తెలంగాణలో బిజెపి ని అధికారంలోకి తేవడం సులువు అవుతుందని మేధావి వర్గంతో పాటు కార్యకర్తలు భావిస్తున్నారని ఆయన తెలిపారు.

# బావుల వద్దకు వెళ్ళే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలి

**జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్రంలో వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం వలన జమ్మికుంట మండల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు, కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్ళేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జమ్మికుంట మండలంలోని అనేక గ్రామాలలో మానేరు పరివాహక ప్రాంతం ఉన్నందున వరద నీరు ఎక్కువగా వస్తుందని వారు సూచించారు. ఈ వర్షం దాదాపు రెండు రోజులుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని వారు సూచించారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టాన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని తగు సూచనలు చేశారు. రెండు రోజుల నుండి వర్షం ఎక్కువగా ఉన్నందు వలన మత్స్యకారులు చెరువులలో చేపలు పట్టడం ఆపాలని పేర్కొన్నారు. ముఖ్యంగా కరెంటు స్థంభాల వద్ద ఎవరు కూడా వాహనాలు నిలుపరాదని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ వైద్యులను ఆయన కోరారు.

హుజూరాబాద్ వార్త

# డిఎస్‌పిని కలిసిన యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు

**మల్యాల, ప్రభాత వార్త:**



జగిత్యాల డిఎస్పి గా ఇటీవల బాధ్యతలను చేపట్టిన ఎన్. వెంకటస్వామి ని బుధవారం జగిత్యాల జిల్లా యాదవ హక్కుల పోరాట సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంఘు నాయకులు డిఎస్పి వెంకటస్వామి కి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్, జాతీయ ఉపాధ్యక్షులు జదల శ్రీనివాస్, వాసం మల్లేష్, జక్కుల తిరుపతి, వినోద్ కుమార్, రాజేష్, మెరుగు అంజి, కొక్కెర మల్లేష్ యాదవ్ తో పాటు స్థానిక నాయకులు అశోక్, కొండన్న,మనోజ్ యాదవ్, మోహన్ తో పాటు వివిధ గ్రామాలకు చెందిన సంఘు నాయకులు పాల్గొన్నారు.

# పిల్లల టీకాలపై దేశ వ్యాప్త యు - విన్ యాప్ పై అవగాహన

**మల్యాల, ప్రభాత వార్త:**



పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్ళ లోపు చిన్నారుల వరకు అందించనున్న వ్యాధీ నిరోధక టీకాలపై ఇకపై దేశవ్యాప్తంగా ఒకే యాప్ లో నమోదుకు కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. తద్వారా రాష్ట్రాల నుండి జీవనోపాధికి వచ్చి తిరిగి వారి స్వరాష్ట్రానికి వెళ్ళిన వారికి టీకాల విషయంలో అందుబాటులో సేవలు కల్పించేందుకు గాను ప్రత్యేకమైన యు - విన్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ మేరకు నూతనంగా ప్రవేశపెట్టిన యు - విన్ ఆప్‌లో టీకాల నమోదు పై మల్యాల రైతు వేదికలో బుధవారం మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి మండలంకు చెందిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు శ్రీనివాస్, సమియోద్దీన్, టివోటి అంజిరెడ్డి తో పాటు మల్యాల, కొడిమ్యాల, పెగడపల్లి వైద్యాధికారులు మౌనిక, నరేష్, రమ, మూడు మండలాల ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# మల్యాలలో కార్గిల్ లో వీర జవానులకు నివాళులు

**మల్యాల, ప్రభాత వార్త:**



కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత జవానులకు బుధవారం మల్యాల మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీర జవానుల చిత్రపటాలకు పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జై జవాన్ జై కిసాన్ నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నర్సయ్య, జవాన్లు చిట్టెం మహేష్, శ్రీను, నాయకులు, జున్ను సురేందర్, కొంక నర్సయ్య, గుర్రం శ్రీధర్, మద్ది రాజేశం, నీలం రవి, కోయిల శ్రీనివాస్, గడువు రవీందర్, గంగ నర్సయ్య, రఘు, రాజశేఖర్ తో పాటు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మాజీ జడ్పి చైర్ పర్సన్ తులా ఉమా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ఆర్మీ జవాన్ల త్యాగాలు, పట్టుదల, ధైర్య సాహసాలకు నిదర్శనం కార్గిల్ విజయ్ దివాస్ అని అన్నారు. 1999లో ఇదే రోజున ఆక్రమిత కార్గిల్‌లో భారత జెండా పాతిన సైనికుల ధైర్య సాహాసాలను కొనియాడారు. కార్గిల్‌లో శత్రువులైన అద్భుత విజయం సాధించామని, ఆ పర్వతాలపై మనం మన వారిని కోల్పోయామని, కార్గిల్‌లో భారత్-పాకిస్థాన్‌ల మధ్య దాదాపు రెండు నెలలకు పైగా సాగిన యుద్ధం కొనసాగిందన్నారు. కార్గిల్ కొండల్లోకి రహస్యంగా ప్రవేశించిన పాకిస్థాని చొరబాటు ఉగ్రవాదుల, సైనికులను అంతమొందించారని అన్నారు. ఈ యుద్ధతంలో భారత్ విజేతగా నిలిచిందని అన్నారు. చొరబాటుదారులను అంతం చేయడం లేదా వారిని పారిపోయేలా చేయడం, 26 జులై 1999న, దళాలు కార్గిల్ కొండలను పాక్ సైన్యం భారీ నుంచి పూర్తిగా విడిపించాయని అన్నారు. కార్గిల్ యుద్ధంలో 527 మంది భారత సైనికులు కూడా వీర మరణం పొందారని అన్నారు. దేశ వీరుల త్యాగాన్ని పురస్కరించుకొని ఈయుద్ధంలో అమరులైన వీర జవాన్‌లకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, నాయకులు లోకోజి సతీష్, పాటి సుధాకర్, మోత్కుపల్లి మధు, దురే ట్టి రాజు, పత్తిపాక శ్రీనివాస్, మూడపల్లి ముఖేష్, గొల్లపల్లి సాయిక్రిష్ణ, లచ్చయ్య, గోగుల కొండ శివ సాయి, బర్రి మల్లేశం తదితరులున్నారు.

## అనాథ కుటుంబానికి ఆది శ్రీనివాస్ ఆర్థిక సహాయం

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన పొలాల లత శ్రీనివాస్ అనారోగ్యంతో మరణించగా, అనాథ కుటుంబాన్ని బుధ వారం రాజన్న సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే కట్ట లింగంపేట గ్రామానికి చెందిన గుడిపల్లి సతీష్ గత నాలుగు రోజుల క్రితం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను, మల్యాల గ్రామానికి చెందిన మధుసూదన్, పిట్ల కాశయ్య, కిష్టంపేట గ్రామానికి చెందిన జోగుల కనకయ్యల కుటుంబాలను పరామర్శించి, సంతాపం ప్రకటించారు. రానున్న రోజుల్లో వారి కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆది శ్రీనివాస్ వెంట జడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు ఆవారి రమేష్, ఎల్లాల దశరథం, కోరుట్ల చంద్రయ్య, అవారి మనోహర్, ఏనుగుల పర్శ రాములు, మారుపాక పర్శ రాములు, గుడిపల్లి హరీష్, కొమురవెల్లి రవీందర్ రావు, మల్లారపు లక్ష్మణ్, ఎండి. ఖరీం, నాగిరెడ్డి, రఘుపతి, సతీష్ తదితరులున్నారు.

## ప్రజా రక్షణకే పోలీస్

**-నిమ్మపల్లిలో పోలీస్ మీ కోసం కార్యక్రమం**

**-ఎస్సై అంజనేయులు**

కోనరావుపేట, ప్రభాతవార్త



ప్రజా రక్షణ కోసమే పోలీస్‌లు పని చేస్తున్నారని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సైతం పోలీస్‌లకు సహకరించాలని ఎస్సై డి. అంజనేయులు పేర్కొన్నారు. బుధవారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామ పంచాయతీ అవరణలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'పోలీస్ మీ కోసం' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు పోయి కేసుల పాలుకావద్దన్నారు. రాజీమార్గంతోనే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. మైనర్‌లకు బైక్, కార్లు ఇవ్వరాదన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా తమను సంప్రదించాలని, భూ సమ్యలుంటే కోర్టును ఆశ్రయించాలన్నారు. గ్రామాల్లో చట్టాన్ని ఎవరైనా చేతిలోకి తీసుకుంటే మాత్రం కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో ప్రధాన కూడలిల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఎవరైనా అపరిచితులు సంచరిస్తే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, రైతు సమన్వ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రాజమౌళి, కానిస్టేబుల్లు నరేష్‌కుమార్, రాజశేఖర్, రవి స్థానికులు ఉన్నారు.

## ముందస్తుగా మొహర్రం వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త.



మొహరం పర్వదినాన్ని పురస్కరించుకని ముందస్తుగా చందుర్తి మండల కేంద్రంలో టైగర్ యూత్ ఆధ్వర్యంలో యువకులు పులి వేషాధారణలతో ఆట పాటలతో డప్పుచప్పుల్లతో నృత్యాలు చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టైగర్ యూత్ సభ్యులు మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ప్రతీ ఏటా ఆనవాయితీగా మొహర్రం సందర్భంగా వేషాధారణలు వేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టైగర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## సౌర విద్యుత్తు పెట్టుకుంటే శ్రీనిధి రుణాలు ప్రభుత్వం అందిస్తుంది

ఎలిగేడు, ప్రభాతవార్త :



విద్యుత్ ఖర్చుల భారం నుండి స్వయం సహాయక సభ్యులు సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకొని ఖర్చులను తగ్గించుకోవచ్చని టిఎస్ రెడుకో మేనేజర్ పరమాచారి అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో సోలార్ విద్యుత్ పై గృహ నిర్మాణాదారులకు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోనే సుల్తాన్‌పూర్ గ్రామం సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైందని సోలార్ విద్యుత్ వినియోగించి లాభాలు పొందవచ్చా అన్నారు. ఉపయోగించడం వల్ల సోలార్ విద్యుత్తు ఉపయోగించడం వల్ల పర్యావరణ పరిరక్షణలో భాగంగా శ్రీనిధి సహాయక సభ్యులకు శ్రమ గృహాలకు సౌర విద్యుత్తు ఏర్పాటు చేసుకోవడానికి రుణాలు అందిస్తారని తెలిపారు. గృహ నిర్మాణాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సౌర విద్యుత్ వాడడం వల్ల బిల్లులో తగ్గుదల నిర్వహణ ఖర్చులు తగ్గుతాయన్నారు. సుల్తాన్‌పూర్ గ్రామంలో 20 మంది గృహ నిర్మాణాదారులు సౌర విద్యుత్ పెట్టుకోవడానికి ముందుకు వచ్చారని సర్పంచి హర్షణపల్లి వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రభుత్వం శ్రీనిధి రుణాల ద్వారా అందిస్తున్న సోలార్ విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించుకోని సుల్తాన్‌పూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలబెట్టాడానికి ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రామ్ నారాయణ మేనేజర్ ప్రభాకర్, అసిస్టెంట్ మేనేజర్ రాకేష్ కుమార్ లతో పాటు సీసీ లు విఓఎ లు శక్తి సంఘాల మహిళలు శక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.




## మోకాళ్లపై నిలబడి పంచాయతీ కార్మికుల నిరసన

చందుర్తి, ప్రభాతవార్త.



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి, రుద్రంగి మండలాల గ్రామ పంచాయతీ కార్మికులు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలు బుధవారంతో 21వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా కార్మికులు మోకాళ్లపై నిలబడి వినూత్న నిరసన తెలిపారు. కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మల్యాల నర్సయ్య మాట్లాడుతూ గతంలో కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నెలకు 19వేల రూపాయల వేతనం ఇవ్వాలని, మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 10లక్షల ప్రమాద బీమా ఇవ్వాలని, అర్హత కలిగిన కారోబార్లను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మామిడి నరేష్, కార్మికులు గంధం ప్రదీప్, పోతు రాజేశం, వివిధ గ్రామాల పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ సదస్సుకు తరలిన నాయకులు

చందుర్తి, ప్రభాతవార్త.



కర్ణాటక రాష్ట్రం బెంగళూర్‌లో జరిగిన జాతీయ యువజన కాంగ్రెస్ సమ్మేళన కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి యువజన కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. వేములవాడ నియోజక వర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ యువజన సమ్మేళనానికి తరలివెళ్లారు. మెరుగైన భారత దేశ పునాది, అందరి హక్కు, అందరి వాటా అనే అంశంపై జరిగిన సదస్సుకు దేశం నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ యువ ప్రతినిధులు హాజరయ్యారు. మెరుగైన భారత దేశానికి పునాది వేయడానికి పూర్తిగా సిద్ధంగా ఉండాలనే ఉద్దేశ్యంతో బెంగళూర్‌లో మూడు రోజుల పాటు కొనసాగే యూత్ కాంగ్రెస్ సదస్సులో భాగంగా వేముల వాడ నియోజక వర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో యువ నాయకులు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కౌడగాని వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్ పార్టీ మారే ఆలోచన లేదు

చందుర్తి, ప్రభాతవార్త.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం అహర్నిషలు కృషి చేసిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీని వీడుతున్నట్లు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్‌గా పని చేసే తెలంగాణ ఉద్యమంలో మడమతింపకుండా పని చేశాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పొన్నం ప్రభాకర్‌కు మంచి స్థానం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అలాంటి వ్యక్తి పార్టీ మారే ఆలోచన లేదని అన్నారు.

# గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**చొప్పదండి నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం**

గంగాధర ప్రభాతవార్త:



గ్రామ పంచాయితి సిబ్బంది తమ సమస్యలపై 21 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవదిక సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిపిసిసి అధికార ప్రతినిధి చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అన్నారు.గంగాధరలో గ్రామ పంచాయితి సిబ్బంది బిక్షాటన చేస్తున్న సందర్భంగా మాట్లాడారు. గ్రామ పంచాయితీ సిబ్బందిని మల్టీ పర్పస్ వర్కర్లుగా ఉపయోగించుకుని జిఒ నెం. 51ను వెంటనే రద్దు చేయాలని అన్నారు. సిబ్బందికి 19500 రూపాయల కనీస వేతనం ఇవ్వాలని సిబ్బందికి ప్రభుత్వ ఖజానా నుండి నేరుగా సిబ్బంది బ్యాంక్ ఖాతాల్లో వేతనాన్ని జమ చేయాలని అన్నారు. కేటగిరిల వారిగా హోదాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రమాదవశాత్తు మరణించినట్లయితే ప్రభుత్వం 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది సమస్యలు పరిష్కరించే అంతవరకు కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో అండగా ఉండి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితి సిబ్బంది పాల్గోన్నారు.

## జిల్లా లెక్చరర్ల సంఘం ఉపాధ్యాక్షునిగా ఐలయ్య

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం 475 జిల్లా శాఖ ఉపాధ్యాక్షునిగా చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత ఉప న్యాసకులుగా విదులు నిర్వర్తిస్తున్న ఐలయ్య ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు కరీంనగర్‌లో నిర్వహించిన ఎన్నికలలో ఆయనను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లెక్చరర్ల సమస్యల పరిష్కారం కోసం సంఘ నియమ నిబందనలకు లోబడి కృషి చేస్తామని అన్నారు.

## హోమియో వైద్య పరీక్షలు

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలోని కరీంపేట్ గ్రామంలో మంగళవారం హోమియో వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యాధికారిణి సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి మాట్లాడుతూ... గ్రామంలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా వైద్య సేవలను 149 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, సర్పంచ్ మల్లయ్య, ఏఎన్ఎం మల్లిక, ఫార్మసిస్ట్ అర్చన, ఆశ వర్కర్ లక్ష్మి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

కోనరావుపేట,ప్రభాతవార్త



కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి దేవయ్య ఇటీవల మృతి చెందగా, ఆ కుటుంబాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పరామర్శించారు. బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబానికి తమ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా, నాయకులు తాళ్లపల్లి ప్రభాకర్,మాజీ ఎంపీటీసీ రాజయ్య, భాస్కర్‌రెడ్డి, రాజు, బన్నీలు ఉన్నారు.

## వెంకటయపల్లిలో డ్రైడే కార్యక్రమం

గంగాధర ప్రభాతవార్త:



గంగాధర మండలంలోని వెంకటయపల్లి గ్రామంలో డ్రైడే కార్యక్రమం బుధవారం నిర్వహించినట్లు సర్పంచ్ తెలిపారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రోగాలు ప్రబలకుండా ఉండడానికి ఇంటిముందు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.నిల్వ ఉన్న నీటిలో క్రిములు అదికమై రోగాలకు దారితీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గోన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రామడుగు ప్రభాతవార్త:



సమాజంలో మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఆర్థిక శక్తిగా ఏదిగేందుకు తనను తాను మలుచుకోవాలని ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ అన్నారు. మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో రైసింగ్ సన్ యూత్‌క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ మాట్లాడుతూ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ మహిళలకు ఆత్మ గౌరవంతో పాటు స్వయం ఉపాధి కలిగేలా చేస్తుందని మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం రైసింగ్ సన్ యూత్ క్లబ్ అధ్యక్షులు గజ్జెల అశోక్ మాట్లాడుతూ మహిళలు ఈ ఉచిత కుట్టు శిక్షణ సద్వినియోగం చేసుకోని అర్థికాభివృద్ది సాధించాలని సూచించారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘం తౌటు మంగమ్మ, కరీంనగర్‌కు చెందిన ఉమెన్స్ డెవలప్‌మెంట్ సోసైటి, హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్, విఫర్ నీడి, యూఎస్‌ఎ సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జవ్వాజీ హరీష్, ఉపసర్పంచ్ అంజయ్య, గల్ఫ్ జేఏసి అద్యక్షులు చిలుముల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు జేరిపోతుల నర్సయ్య, మాదవి, గజ్జెల రవీందర్, కొమురయ్య, ఎల్లయ్య, మల్లయ్య, పోచయ్య, అంజయ్య, మహేష్, సంపత్, అజయ్, వెంకటేష్, తదితరులు పాల్గోన్నారు.

## ఓదెలలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజులు డప్పు చప్పుళ్ళ మధ్య మహిళలు బోనాలతో శివసత్తుల పూనకాలతో పెద్దమ్మ తల్లి గుడి వద్దకు బోనాలతో వెళ్ళారు. అనంతరం పెద్దమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘం పెద్ద మనుషులు, సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ సంఘాల అధ్యక్షులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## రేణుక ఎల్లమ్మ ఆలయానికి విరాళం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో రేణుక ఎల్లమ్మతల్లి ఆలయానికి కరీంనగర్ కార్పోరేటర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంసాల శ్రీనివాస్ విరాళాన్ని అందించి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురు మరమ్మత్తుల గురించి వివరించగా పదివేల రూపాయల విరాళాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మొదుంపల్లి రమేష్, మొదుంపల్లి శేఖర్, మొదుంపల్లి అనిల్, మ్యాకల రాజేష్, బజారి లచ్చయ్య, ఎం. అంజయ్య, ఎం. రవి,బి. అంజయ్య, కె. మల్లయ్య, డి. లక్ష్మణ్, చాతర్ల రవి, చిలుముల ప్రదీప్‌కుమార్,ముల్కాల గంగారం, గసికంటి అరుణ్, తోడేటి బాబు, సంపతి అశోక్, దరిపెల్లి క్రాంతి, జల్లి కోటేశ్వర్, మారుముల సాంబయ్య, గసికంటి శ్రావణ్, కల్లెపెల్లి నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను తనిఖీ చేసిన ఎంపిపి

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని షెడ్యూల్ కులాల ఇంటగ్రేటెడ్ హాస్టల్‌ను ఎంపిపి చిలుక రవీందర్ ఆకస్మికంగా తనికి చేశారు. గత పది రోజులుగా ఎడ తెరిపి లేకుండా వర్షాలు కురవడంతో ఆయన ఆకస్మికంగా హాస్టల్‌ను, హాస్టల్ పరిసరాలను తనికి చేశారు. హాస్టల్ నిర్వహణ వరద నీరు బోజన సదుపాయం వర్షాకాలంలో వ్యాదుల నివారణ దోమలమందు పిచికారి తదితర అంశాలపై మాట్లాడారు. నాణ్యమైన బోజనాన్ని అందించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమశాఖ అధికారి సత్య నారాయణ రెడ్డి, పలువురు విద్యార్థులు పాల్గోన్నారు. మద్యాహ్న సమ యంలో ఎంపిపి విద్యార్థులతో కలిసి బోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ జిల్లా అధ్యక్షునిగా ప్రేమ్‌సాగర్

చొప్పదండి ప్రభాతవార్త:



తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల అసోసియేషన్ జిల్లా అద్యక్షులుగా నేవూరి ప్రేమ్‌సాగర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉపాధ్యాక్షులు లింగంపల్లి దేవేందర్ అద్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కరీంనగర్ జిల్లా శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అద్యక్షునిగా నేవూరి ప్రేమ్‌సాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనుమండ్ల శ్రీనివాస్ కోశాదికారిగా బి. కొండయ్య ఉపాధ్యాక్షులుగా ఐలయ్యను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ జిల్లాలోని లెక్చరర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అన్ని ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారి ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యవసాయ రంగంలో యువత పాత్ర ఎక్కువగా ఉండాలి

**- స్టేట్ బ్యాంకు జనరల్ మేనేజర్ రాకేష్...**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న "యూత్ అగ్రి సమ్మిట్"లో భాగంగా రెండవరోజు తంగళపల్లి మండలంలోని జిల్లెల్ల బాబు జగ్జీవన్‌రామ్ వ్యవసాయ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, హైద్రాబాద్ సర్కిల్ చీఫ్ జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో యువత పాత్ర ఎక్కువగా ఉండాలని, యువతను ప్రోత్సహించడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. అనంతరం స్మార్ట్ అగ్రి ఇన్పుట్స్ హెడ్ మెందు శ్రీనివాస్‌లు మాట్లాడుతూ యువత వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి ఉండే అవకాశాల గురించి వివరించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం అధికారులు డా.యం.వెంకటరమణ(రిజిస్ట్రార్), డా.సీమ(డీన్ ఆఫ్ అగ్రికల్చర్), డా.జె.సత్యనారాయణ(డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఆఫైర్స్), డా.సి.నరేందర్‌రెడ్డి(అసోసియేట్ డీన్, కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్, రాజేంద్రనగర్) వారు మాట్లాడుతూ విద్యార్థులు వ్యవసాయంలో నూతన ఆవిష్కరణలు చేపడుతూ సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయాన్ని లాభసాటిగా మరాఖ్చ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టాలనికోరారు. అనంతరం



రాష్ట్రంలోని 9 వ్యవసాయ కళాశాలల నుండి వచ్చిన 2010 మంది విద్యార్థులు 4 అంశాల మీద ప్యానెల్ డిస్కషన్ జరిపారు. ఇందులో వ్యవసాయ రంగంలో యువతకు ఎదురయ్యే సమస్యలు, అవకాశాలు, వాతావరణ ఆధారిత వ్యవసాయం, నూతన సాంకేతికత మొదలగు అంశాల మీద చర్చలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల, అసోసియేట్ డీన్ డా.టి.ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇక్కడ నిర్వహించడం ఆనందంగా ఉందని ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతిఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామాల్లో అభివృద్ధికి ప్రత్యేక కృషి

**- ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య**

*రుద్రంగి, ప్రభాతవార్త :*

రుద్రంగి మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో మండలంలో గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నామని ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పిటిసి గట్ల మీనయ్య అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో జడ్పి నిధుల నుండి మంజూరైన 2 లక్షల 50 వేల నిధులతో బోర్‌విల్‌కు ఎంపీపీ గంగం స్వరూపారాణి, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, స్థానిక నాయకులతో కలిసి జడ్పిటిసి గట్ల మీనయ్య భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలో భాగంగా ఇప్పటికే చాలా కుల సంఘాలకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ నిధుల నుండి మండల కేంద్రంలోని స్నేహ సంఘం వద్ద బోరు మోటార్, ఎస్సీ కాలనీలో బోరుబావికి భూమిపూజ చేసి పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు సహకారంతో ఎంపీపీ, జడ్పి నిధులతో మండలాన్ని మరింత అభివృద్ది



చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, సర్పంచ్ తర్రె ప్రభలత, ఆలయ కమిటీ చైర్మన్ కొమిరె శంకర్, బిఆర్ఎస్ నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, దయ్యాల కమలాకర్, దయ్యాల నారాయణ, దాసరి గంగరాజం, పూదరి శ్రీణివాస్, పెద్దులు, బీఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలో పల్లెలన్నీ సస్యశ్యామలం...

**- బీఆర్ఎస్ నాయకులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

పల్లె ప్రగతితో గ్రామాల్లో సమూల మార్పు జరిగి పట్టణాల తరహాలో పల్లెలు అభివృద్ధి చెందాయని, సీఎం కేసీఆర్ సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్న తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ మేరకు తంగళపల్లి మండలంలోని కస్బేకట్కూర్ (చింతపల్లె) గ్రామంలో జడ్పి న ఇధులతో మంజూరైన బోరు మోటారు భూమిపూజ కార్యక్రమంఓ స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ రాష్ట్రనేత చీటి నర్సింగరావు హాజరయ్యారు. ఈ ఒసదర్భ:గా జడ్పిటిసి మాట్లాడుతూ తనను జడ్పీటీసీగా గెలిపించిన మండల ప్రజలు రుణం ఎప్పటికీ మర్చిపోనని అన్నారు. పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాల అమలుకు కృషి చేస్తానని



పేర్కొన్నారు. సిరిసిల్లను సిరుల ఖిల్లాగా మార్చిన ఘనత మంత్రి కేటిఆర్‌కే దక్కుతుందన్నారు. మంత్రి కేటిఆర్ నాయకత్వంలో పనిచేస్తూ మండలాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వలకొండ వేణుగోపాల్‌రావు, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, సిరిసిల్ల ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, బిఆర్ఎస్ నాయకులు అంకారపు రవీందర్, నవీన్‌రావు, వెంకట్రావు, ప్యాక స డైరెక్టర్ బండి దేవేందర్ యాదవ్, నీరటి బాబు, సామల శ్రీనివాస్, ప్రశాంత్, చీమల ప్రశాంత్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను సత్కరించిన మేడిపల్లి భీమారం మండల నాయకులు

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును మేడిపల్లి భీమారం మండల నాయకులు బుధవారం ఘనంగా సత్కరించారు. రాగోజీపేట గ్రామంలో దొంగ మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి టిటిడి ద్వారా రూ.10 లక్షలు మంజూరు చేయించినందుకు మేడిపల్లి, భీమారం మండలాల పార్టీ మహిళ అధ్యక్షురాలు అల్లూరి సుమలత, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి సుజాత గ్రఆమ యూత్ అధ్యక్షులు శ్రీనివాస్, సోషల్ మీడియా అధ్యక్షులు శివ, ఎస్‌సీ సెల్ అధ్యక్షులు శివకుమార్, బీసీ సెల్ అధ్యక్షులు జె.మల్లేష్, శాసన సభ్యులు రమేష్‌బాబును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి నిధుల సహకారం, దళితబంధు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణాలకు తగు నిధులు మంజూరు చేస్తామన్నారు.



వేములవాడ వార్త

# బిజెపి జిల్లా అధ్యక్షుడు రామకృష్ణకు తృటిలో తప్పిన ప్రమాదం...

*వేములవాడ, ప్రభాతవార్త :*







రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణకు తృటిలో ప్రమాదం తప్పింది. ఉజ్జయిని నుండి వేములవాడకు వస్తున్న సమయంలో భోపాల్ సమీపంలో ఉదయం 10.30ని.లకు రోడ్డుపైకి అకస్మాత్తుగా పశువులు రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన వెంటనే బిజెపి మధ్యప్రదేశ్ ఇంచార్జి మురళీధర్‌రావుకి విషయం తెలుపగా భోపాల్‌లో ఉన్న బిజెపి నాయకులకు ఆయన ఫోన్ చేసి వెంటనే అక్కడి స్థానిక నాయకులు ప్రమాద స్థలికి చేరుకొని పరామర్శించారు. అదే సమయంలో సియార్ ఎమ్మెల్యే సుధాన్షు రాయ్ ప్రతాప రామకృష్ణను కలిసి వేరే వాహనం ఏర్పాటు చేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. కారు ముందటి భాగం చాలా వరకు దెబ్బతిన్నది. వెంటనే స్పందించిన మురళీధర్‌రావుకు భోపాల్ బిజెపి నాయకులు ఎమ్మెల్యే సుధాన్షురాయ్‌కు రాజన్న సిరిసిల్ల బిజెపి నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, బండి సంజయ్

*వేములవాడ, ప్రభాతవార్త :*

రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణను మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌లు ఫోన్ ద్వారా పరామర్శించారు. ప్రతాప రామకృష్ణ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న వెంటనే విద్యాసాగర్‌రావుతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆది శ్రీనివాస్, బిజెపి జాతీయ నాయకులు మురళీధర్‌రావు ప్రతాప రామకృష్ణకు ఫోన్‌చేసి క్షేమసమాచారాలు తెలుసుకున్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో పలువురు బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు చీటి నర్సింగరావు, పూర్మాని రామలింగారెడ్డి, వలకొండ వేణుగోపాలరావులు పరామర్శించారు. ఈ మేరకు ప్రమాదవశాత్తూ గాయపడ్డ గ్రామానికి చెందిన బల్లెపు రమేష్, పొన్నం శంకర్‌గౌడ్‌లను పరామర్శించి వారి కుటుంబాలకు ధైర్యం చెప్పారు. భారీ వర్షానికి ఇటీవల గోడ కూలిన సంఘటనలో 20 మేకలు చనిపోయి బాధలో ఉన్న బుచ్చగారి ఎల్లయ్య కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేత పూర్మాని లింగారెడ్డి, కస్బే కట్కూర్ సర్పంచ్ వలకొండ వేణుగోపాలరావు, ఎంపిటిసి అంజయ్య, ఫ్యాక్స్ డైరెక్టర్ దేవేందర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు నీరటి బాబు, అంకారపు రవీందర్, నవీన్‌రావు, వెంకట్రావు, సామల శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బల్లెపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ స్వామి, దేవుని రమేష్, పుట్ట భాను తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ వెనకుండి నడిపించిన మహానీయుడు

### తెలంగాణకు జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి

మంథని - ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన జీవితాన్ని అంకితం చేసి తొలివిడుత ఉద్యమంలో ముందుండు పాల్గొని మలివిడుత ఉద్యమంలో కెసిఆర్‌ను వెనకుండి నడిపించిన మహానీయుడు తెలంగాణ సిద్దాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని శాసనసభ మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదన్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపైన పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని జడ్పీచైర్మన్ల పుట్ట మధు, జక్కు శ్రీహర్షిణితో కలసి ఆవిష్కరించారు. అనంతరం స్థానిక ఎస్ఎల్‌బి ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ సార్‌తో తనకు తన చిన్నతనం నుండి అనుబంధం ఉందని తాను రాజకీయాల్లోకి రావటానికి జయశంకర్‌సార్ మార్గదర్శకమన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని ఉదృతంగా ముందుకు సాగుతున్న తరుణంలో కెసిఆర్‌కు వెన్నంటి ఉండి మార్గదర్శకుడిగా నిలిచాడన్నారు. ఇలాంటి మహనీయుని విగ్రహాన్ని మంథనిలో ఏర్పాటు చేసుకోవటం అదృష్టమన్నారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ అని నినాదాలుగా దోపిడీకి గురవుతున్న విషయాన్ని గుర్తించిన జయశంకర్ కెసిఆర్ ఉద్యమానికి చేయూతనందించాడన్నారు. మంథని ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఏర్పాటు చేయటం అభినందనీయమని ఆయన అన్నారు. మహనీయుల విగ్రహాల ద్వార వారి చరిత్రను తెలుసుకుని ప్రజలు చైతన్య వంతులవుతారన్నారు. మంథని ప్రజలు ఎన్నికల సమయంలో ఆలోచన చేయాలన్నారు. మంథనిలో జయశంకర్ సార్ విగ్రహాన్ని ఆవిష్కరించటం తన అదృష్టంగా భావిస్తానన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మదు మాట్లాడుతూ నియోజకవర్గంలోని అట్టడుగు వర్గాలవారిలో చైతన్యం లేకపోవటంతోనే ఒకే కుటుంబం 40ఏండ్లుగా అధికారంలో ఉందన్నారు. బిసిలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయటం లేదని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ వచ్చిన తరువాత ఒక బిసి అసెంబ్లీ స్పీకర్ పదవి ఇచ్చిన విషయాన్ని ఆయన గురు _ చేశారు. మహనీయుల చరిత్రను





తెలియజేయటానికే మంథనిలో విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 60శాతం ఉన్న బిసిలు, 20శాతం ఉన్న ఎస్సీలు ఆలోచన చేయాల్సిన అవసరం వచ్చిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ స్పూర్తితో ముఖ్యమంత్రి ముందుకు సాగుతున్నాడని తెలంగాణ రాష్ట్రం సాధించుకోవటంతో జయశంకర్ పాత్ర చాలాకీలకమన్నారు. ఎన్నికల సమయంలో ఓటు వేసేటపుడు ఆలోచన చేసి ఓటు వేయాలన్నారు. అట్టడుగు వర్గాల కోసమే తన ఆరాటం పోరాటమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు

మంథని - ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రజాప్రతినిదులు బుధవారం అసెంబ్లీ మాజీ స్పీకర్ మదుసూదనా చారి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పట్టణంలోని ఎస్ఎల్‌బి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో విలోచవరం మాజీ ఎంపిటిసి లక్కాకుల స్వామి, మంథని మాజీ ఉపసర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి వారి అనుచరులతో బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులు అవలంభిస్తున్న తీరుకు విసుగుచెంది జడ్పీ చైర్మన్ పుట్ట మదు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై తాము బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్‌చైర్‌పర్సన్ పుట్ట



శైలజ, వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో పాటు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణవీధిలో పుట్ట లింగమ్మట్రస్టు ఆధ ్వర్యంలో నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని బుధవారం జడ్పీచైర్మన్ పుట్ట మధు, మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు తాము పూర్తిస్థాయిలో సహకరిస్తామని విద్యార్థులకు కావల్సిన బెంచీలను కుర్చీలను అందించామన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ దంపతులను అంగన్‌వాడీ టీచర్ జయశ్రీ శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిణి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,



ఎంపిపి కొండ శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ గర్రెపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కిషోర్‌తో పాటు

## దళిత సర్పంచ్‌పై అనుచిత వాఖ్యలు చేసిన వారిపై అట్రాసిటి కేసు పెట్టాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని డివిజన్‌లోని ముత్తారం మండలం సీతంపేట గ్రామ సర్పంచ్ దళితుడైన పులిపాక నగేష్‌పైన అనుచిత వాఖ్యలుచేసిన వారిపైన అట్రాసిటి కేసులు నమోదు చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏరా ్టటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సీతంపేట గ్రామ సర్పంచ్ నగేష్‌పైన అదే గ్రామానికి చెందిన రాజమల్లు అనే వ్యక్తి కులం పేరుతో దూషించాడని వెంటనే ఆయనపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ




సమావేశంలో ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు కొయ్యల మొండి, దర్యారం ఎస్సీ సెల్ అధ్యక్షుడు అద్దూరి సమ్మయ్య, కొయ్యల దేవేందర్, అక్కపాక రమేశ్ పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితోనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించిన సింగరేణి

### - సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

గోదావరిఖని, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వ ఒత్తిడితోనే గుర్తింపు ఎన్నికలను సింగరేణి యాజమాన్యం ఎన్నికలు నిర్వహించడం లేదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1ఎ గనిలో బుధవారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలవదనే ఆలోచనతో యాజమాన్యం, కలెక్టర్లతో రాష్ట్రప్రభుత్వం కోర్టులో కేసు వేయించి ఎన్నికల ప్రక్రియను ఆపారని ఆయన ఆరోపించారు. గుర్తింపు సంఘం కాలపరిమితి ముగిసినా యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని అన్నారు. సింగరేణికి వచ్చిన లాభాల వాటా నుంచి 35శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన విద్యుత్, బొగ్గు బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ 16వ మహాసభలు ఆగస్టు 25 నుంచి 27 వరకు గోదావరిఖనిలో నిర్వహిస్తున్నామని, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, రంగు శ్రీనివాస్, సంకె అశోక్, గండి ప్రసాద్, ఎస్.వెంకట్ రెడ్డి, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, కలవేణి రాజేష్, ఉప్పులేటి తిరుపతి, గన్నెర్ల చంద్రయ్య, గుండు శంకర్‌తోపాటు తదితరులున్నారు.

## అపోలో రిచ్‌లో హెల్త్ ప్యాకేజీ

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

అపోలో రీచ్ హాస్పిటల్ కరీంనగర్‌లో బుధవారం ప్రజల ఆరోగ్య అవసరాలకు అనుగుణంగా రెండు కొత్త హెల్త్ ప్యాకేజీలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని హాస్పిటల్ యాజమాన్యం ఒక ప్రకటనలో వెల్లడించింది. నివారణ కంటే నిరోధన ఉత్తమం అనే నానుడిని దృష్టిలో ఉంచుకొని ఆకస్మిక గుండెపోటు మరణాలు అది కూడా యువకుల, మధ్య వయసు వారిలో క్కువగా సంభవిస్తున్న దృష్ట్యా అందుబాటు ధరలో సాధారణ ప్రజానీకం యొక్క ఆదయాం దృష‌్టిలో పెట్టుకొని రూ.999కే పలు రాకల గుండె జబ్బుల నిర్ధారణ పరీక్షలైన ఈసీజీ, 2 డీఈకో, గుండె వైద్యుల సంప్రదింపు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరీక్షలలో ఆకస్మిక గుండెపోటు మరణాలను నివారించవచ్చని, ముందుగా గుండె జబ్బులను గుర్తించవచ్చని అపోలో హాస్పిటల్ గుండె వైద్య నిపుణులు తెలిపారు. సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, నిమోనియా వంటి ప్రాణాంతకమైన వ్యాధులను ముందుగానే గుర్తించటానికి జబ్బుల యొక్క నిర్ధారణ పరీక్షలు అందరికీ అందుబాటు ధరలో మాన్సూన్ ఫీవర్ ప్యాకేజీ రూపంలో రూ.1499కే అందించడం జరుగుతుందన్నారు. ఎలాంటి చిన్న జ్వరానికైనా నిర్లక్ష్యం చేయకుండా, జబ్బు ప్రాణాంతకంగా మారకముందు ముందస్తు పరీక్షలు మాన్సూన్ ప్యాకేజీలో చేయించుకోవాల్సిందిగా హాస్పిటల్ పరిపాలనాధికారి డాక్టర్ నాగ సతీష్‌కుమార్ పేర్కొన్నారు.

## సిరిసిల్ల ఫ్యాక్స్ ద్వారా కారు కొనుగోలుకు రుణం మంజూరు

### - లబ్ధిదారునికి వాహనాన్ని అందిస్తున్న ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, వైస్ చైర్మన్ రమణారెడ్డి...



**తంగళపల్లి, ప్రభాతవార్త :** సిరిసిల్ల ఫ్యాక్స్ ద్వారా కారు కొనుగోలుకు 13 లక్షల రూపాయల రుణాన్ని మంజూరు చేసి లబ్దిదారు గడ్డం భవానికి కారును అందజేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ మాటా డుతూ ఫ్యాక్స్ ద్వారా రైతులకు, కారు, ద్విచక్ర వాహనాల కొను గోలుకు రుణాన్ని మంజూరు చేసి లబ్ధిదారులకు వాహనాలు అందిస్తామని పేర్కొన్నారు. రైతులు బ్యాంకు ద్వారా అందించే రునాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకుకు చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, డైరెక్టర్లు గడీల సురేష్, వెన్నమనేని శ్రీధర్‌రావు, బండి దేవేందర్ యాదవ్, బనావత్ గన్యా నాయక్, కొమ్మెట పర్షయ్య, పన్యాల ప్రమీల, కేడిసిసి బ్యాంకు బ్రాంచి మేనేజర్ ఆర్.దామోదర్, ఫీల్డ్ ఆఫీసర్ ఎన్.బాలయ్య, సీఈవో బుర్ర నరేష్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ ప్రిన్సిపల్ సెక్రటరీని ఘనంగా సన్మానించిన రజక సంఘం జిల్లా అధ్యక్షుడు దుబ్బాక రమేష్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య సారథ్యంలో బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బూర వెంకటేష్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుబ్బాక రమేష్ హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ప్రభుత్వరంగ సంస్థలలో బట్టల కాంట్రాక్టు రజకులకు మాత్రమే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలో ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ సహకారం పట్ల ఘనంగా సన్మానించడం జరిగిందని రమేష్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలయ్యే విధంగా విధానపరమైన ఉత్తర్వులు ఇవ్వాలని రమేష్ ఆయనకు విజ్ఞప్తి చేశారు.

## బీరప్ప దేవాలయ నిర్మాణానికి నిధుల మంజూరీ కొరకు వినతి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



కొడిముంజ కురుమ యాదవ సంఘం బీరప్ప దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే రమేష్‌బాబుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ దేవాలయ నిరామ్ణఆనికి దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో మాట్లాడి సిజిఎఫ్ నిధులు మంజూరు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు భూమాల లక్ష్మణ్, ఉపాధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎల్లయ్య, కార్యదర్శి పర్శరాములు, సభ్యులు రాజు, లక్ష్మణ్, నర్సయ్య, అజయ్, వినయ్, నాగరాజు, లస్మయ్య, పర్శరాములు, మల్లేశం, కనకయ్య ఉన్నారు.

## మండల అభివృద్ధి పనులకై నిధుల మంజూరీ కొరకు వినతి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



మండల అభివృద్ధి కొరకు నిధులు మంజూరీ చేయాలని కోరుతూ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబును రూరల్ ఎంపీపీ బండ మల్లేశం బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిధుల మంజూరీకి సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరీకి తమ సహకారం తప్పక ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఏస తిరుపతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మాండ్లు, మండల పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, కౌన్సిలర్‌లు చందు, మారం కుమార్ ఉన్నారు.

## క్యాన్సర్‌తో బాధపడుతున్న బాలుడికి మన చారిటబుల్ ట్రస్టు ఆర్థిక చేయూత

వేములవాడటౌన్, ప్రభాతవార్త :




క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న బాలుడికి మన చారిటబుల్ ట్రస్టు సభ్యులు ఆర్థిక చేయూత అందించారు. రగుడు గ్రామానికి చెందిన ఇటిక్యాల దేవయ్య కొంతకాలంగా మరణించగా, భర్తలేని నాగలక్ష్మి తన కుమారుడు భాను ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి క్యాన్సర్ ఉందని చెప్పడంతో నాగలక్ష్మి తల్లడిల్లింది. తొమ్మిదేళ్ల వయస్సులో తన కుమారుడికి ఇలాంటి వ్యాధి రావడంతో తల్లడిల్లుతున్న భాను ప్రసాద్ తల్లి నాగలక్ష్మి చేతిలో చిల్లిగవ్వలేక భాను ప్రసాద్ వైద్యం కోసం ఆర్థికసాయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలుసుకున్న మన చారిటబుల్ ట్రస్టు సభ్యులు 5 వేలు ఆర్థికసాయం అందజేసి మానవత్వం చాటారు. ఈ కార్యక్రమంలో మన చారిటబుల్ ట్రస్టు సభ్యులు మోటూరి మధు, చేపూరి రమేష్, గజ్జల రాజశేఖర్, విశ్వనాథుల శ్రీనివాస్, కొమురవెల్లి శివుడు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మొదలైన సిపిఎస్ సంకల్పయాత్ర

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్ర వేములవాడలో బుధవారం మొదలైంది. పట్టణంలోని కోరుట్ల బస్టాండ్ నుండి ప్రారంభమైన ఈ యాత్ర ఈ నెల 31 వరకు పలు జిల్లాల్లో సాధన కొనసాగుతుందని తెలిపారు.

## డిపో ముందు సిపిఐ నిరసన

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :** వేములవాడ ఆర్టీసీ డిపో ముందు సిపిఐ నాయకులు బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు మాట్లాడుతూ ప్రజా రవాణా ఆర్టీసీని కాపాడుకుందామని, ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు బస్సుల అక్రమ రవాణాను అరికట్టాలన్నారు.



## కమీషనర్‌కు వినతి పత్రం అందజేత

చండూరు,26,జులై,(ప్రభాతవార్త):



మైనార్టీ లోన్ కార్పోరేషన్ లోన్‌లు మంజూరు చేయాలని బుధవారం మున్సిపల్ కమీషనర్‌కు చండూరు మున్సిపల్ కోప్షన్ ఎండి ముజిహిద్ వినతి పత్రం అందజేశారు. గతంలో లోన్‌ల విషయంలో అవకతవకలు జరిగాయని, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా పారదర్శకంగా వ్యవ హరించాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎస్‌కె ఖలీల్, ఎండి యూనస్, ఎండి.రఫీ, జావే ద్, సత్తార్, వహీద్, బషీర్, సమీర్, గౌస్, సోహెల్,రఫీ, వజీద్, చాంద్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూపం మహాసభ సన్నాహక సదస్సు విజయవంతం చేయండి

తిప్పర్తి, జులై 26, ప్రభాతవార్త:



ఎమ్మార్పిఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణ ఎమ్మార్పిఎస్ నాయకుడు కత్తుల సందీప్( సన్నీ) మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎంఎస్ఎఫ్ కో ఇంచార్జి వంగూరి బన్ని మాదిగ, కినెర విజ్ఞాన్ మాదిగ హాజరై మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనకై ఆగస్టు రెండో వారంలో హైద్రాబాద్‌లో జరుగు మాదిగల విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలి వర్గీకరణ అంతిమ పోరాటంలో పార్టీలకు అతీతంగా ప్రతి మాదిగ బిడ్డలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇంచార్జీలు సాయి సందీప్, శ్రీను, సిహెచ్ శివ, నాని హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని వార్డులను అభివృద్ధి చేసుకుందాం : మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్, జులై 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని అన్ని వార్డులను రాజకీయాలకు అతీ తంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతోనే నిరంతరం పాటుపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 7వ వార్డులోని సుంద రయ్య కాలనీ, శ్రీకృష్ణ కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న అండం గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను మున్సిపల్ కమిషనర్ భాస్కం రెడ్డి, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కామిశెట్టి శైలజా భాస్కం గుప్తాలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీల్లో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. వార్డుల్లో నెలకొన్న మౌళిక సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. సిసి రోడ్లను పూర్తి స్థాయిల్లో వేయిం చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో లక్కారం మాజీ సర్పంచు పాశం సంజయ్‌బాబు, గుండెబోయిన వెంకటేశం, కుక్కల నర్సింహా, గుండెబోయిన ఐలయ్య, రొండి నర్సింహా, దంటిక శంకర్, నూనె రామచంద్రయ్య, కాలనీ వాసులు, మహిళలు తదితరులున్నారు.

# కరీంనగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు కృషి: మంత్రి గంగుల

- రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి గంగుల



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ నియోజకవర్గాన్ని తెలంగాణలోని ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు దృఢ సంకల్పంతో ముందు సాగుతున్నామని, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం చర్లబూత్కూర్ చామనపల్లి గ్రామాల్లో సుమారు 7 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు భూమిపూజ నిర్వహించి, పనులను ప్రారంభింఆచరు. తొలుత చర్లబుత్కూర్‌కు చేరుకున్న మంత్రి గంగుల చర్లబూత్కూర్ పోచమ్మ వాగు నుండి ప్రశాంత్ నగర్ కాలనీ మీదుగా దుబ్బపల్లి వరకు రూ.4కోట్లతో నిర్మించనున్న బిటిరోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో చేపట్టి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్కడి నుండి చామన్ పల్లికి చేరుకున్న మంత్రి గంగుల చామన్ పల్లి బహదూర్ ఖాన్ పేటహ మధ్యలో రూ.కోటితో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరం చామన్ పల్లి ఎస్సీ కాలనీలో 45 లక్షలలో రహదారి పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేశారు. మరో 95 లక్షలతో చామనపల్లి నుండి చాకుంట బిటి రోడ్డు కల్వర్ట్ పనులకు భూమిపూజ నిర్వహించారు. అంతేకాకుండా చామనపల్లిలో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ కోసం భూమి పూజ నిర్వహించిన మంత్రి గంగుల, చర్లబూత్కూర్, ఇత్రాజ్‌పల్లి రోడ్ డ్యామ్‌పై బ్రిడ్జీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలంటూ అధికారులను ఆదేశించారు. పనులను నాణ్యతతో చేపట్టి అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహించరాదంటూ సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగర్‌తోపాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో సైతం మట్టిరోడున అనేది కనిపించకుండా సిసి, బిటీ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. భారీగా కురుస్తున్న వర్షాల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. సిఎం కేసీఆర్ సహకారంతో పెదదన ఎత్తున నిధులు తీసుకువచ్చి కరీంనగరాన్ని హైదరాబాద్ తర్వాత రెండవ గొప్ప నగరంగా తీర్చిదిద్దామని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, మండల పార్టీ అధ్యక్షులు శ్యామ్ సుందర్‌రెడ్డి, ఎంపీపీ తిప్పరి లక్ష్మయ్య, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్, సర్పంచ్ దబ్బెట రమణారెడ్డి, స్థానిక సర్పంచ్ బొగొండ లక్ష్మీ అయిలయ్య, పురుమళ్ళ శ్రీనివాస్ పాల్గొన్నారు.



జిల్లా నూతన కలెక్టర్, అదనపు కలెక్టర్‌లకు మంత్రి సమక్షంలో

# బీఆర్ఎస్ శ్రేణుల ఘనస్వాగతం

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** కరీంనగర్‌కి నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గోపి ఐఏఎస్‌కి, అడిషనల్ కలెక్టర్‌లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్‌లకు జిల్లాకు వస్తున్న సందర్భంగా కేసీఆర్ రెస్ట్ హైజ్‌లో రాష్ట్ర పౌరసరఫరాల, బీసి సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ సమక్షంలో వారికి పుస్తకం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేనీ మధు, కొత్తపల్లి చైర్మన్ రుద్రరాజు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మెంబర్ దీకొండ కులదీప్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

- వర్ష ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ భాస్కర్ ఆదేశించారు.జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు.వర్షాల ప్రభావం వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు.ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు,కాలువలు,స్తంభాల సమీపంలోకి వెళ్లవద్దని,ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కమ్మనురు బ్రిడ్జి వద్ద గోదావరి యొక్క నీటి ప్రవాహాన్ని పరిశీలించారు.అనంతరం బీర్పూర్ పోలీస్ స్టేషన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.

# ఎగువ మానేరు సందర్శకులకు పోలీసుల ఆంక్షలు

- ప్రాజెక్టు పరిసరాల్లో భారికేడ్లు




**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పొంగి పొర్లుతున్న గంభీరావుపేట మండలం నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు సందర్శించడానికి వచ్చే సందర్శకులకు పోలీసులు బుధవారం ఆంక్షలు విధించారు. ఎగువ మానేరు మత్తడి నుండి నీరు ప్రమాధకరంగా పరవళ్లు తొక్కుతున్నందున ప్రజల భద్రతా ప్రమాణాల దృష్ట్య ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. మానేరు ప్రాజెక్టును సందర్శించడానికి దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలను అనుమతించడంలేదు. ప్రాజెక్టు రహదారి మద్యన భారికేడ్లను ఏర్పాటు చేసి పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. ఎగువ మానేరు వద్దకు ఎవ్వరు రాకూడదని, రావపోకలు నిలిపివేశామని ఎస్సై మహేష్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు వద్ద కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# 3 కోట్ల సిడిపి నిధులు మంజూరు చేసిన కేసీఆర్

- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు మరో 3 కోట్లు మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌ను వేములవాడ ఎమ్మెల్యే రమేష్‌బాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని, వేములవాడ నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారన్నారు.



# జిల్లాలో కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ పెండింగ్ భూసేకరణ త్వరలోనే పూర్తి చేస్తాం

- జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** కొత్తపెల్లి మనోహరాబాద్ కు సంబంధించిన రైల్వే లైన్ పెండింగ్ భూసేకరణ ప్రకియను జిల్లాలో సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ కేంద్ర అధికారులకు తెలిపారు.బుధవారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో వీడియె కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్ సమన్వయ క్యారదర్శి విజయ్ తివాన్ రైల్వే లైన్ పురోగతిలో ఉన్న రోడ్లు ,భూసేకరణ తదితర అంశలపై డిల్లీ నుండి సమీక్ష నిర్వహించారు. కొత్తపెల్లి మనోహరాబాద్ కు సంబంధించిన రైల్వే లైన్ భూసెకరణకు సంబందించిన పురోగతిని కేంద్ర ప్రభుత్వ అధికారులు అడిగి తెలసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లకు సంబంధించి సుమారు 956 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉండగా ఇప్పటికి 808 ఎకరాలు భూసేకరణ పూర్తియిందని జిల్ల అదనపు కలెక్టర్ తెలిపారు.దీనిని రైల్వే శాఖకు అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.పెండింగ్‌లో ఉన్న భూసేకరణ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కొత్తపెల్లి మనోహరబాద్‌కు సంబందించిన రైల్వే లైన్ పెండింగ్ భూసేకరణ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్ర అధికారులు జిల్లా అదనపు కలెక్టర్‌కు సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్ల పరిశ్రమ శాఖ మేనేజర్ ఉపేందర్‌రావు, ఆర్‌అండ్‌బి డిఈఈ రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులకు న్యాయం జరిగేలా కృషి చేయాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - గంభీరావుపేట పోలీస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**గంభీరావుపేట, ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో మర్యాదగా ప్రవర్తిస్తూ, వారి ఫిర్యాదులకు న్యాయం జరిగేలా కృషి చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. డయల్ 100 కాల్స్‌కు తక్షణమే స్పందించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకోవాలని సూచించారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు, రికార్డుల నిర్వహణ, రిసెప్షన్, జీడి ఎంట్రీ తదితర రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న నేరాల నమూనాకు అనుగుణంగా గస్తీ పెట్రోలింగ్‌లను పెంచాలన్నారు. స్టేషన్లలో క్రైమ్ పాట్రాన్స్, ఫంక్షనల్ వర్టికల్స్ పనితీరు పరిశీలించి 5ఎస్ ఇంప్లిమెంటేషన్ పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని కోరారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహిస్తూ డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటన స్థలానికి చేరుకోని సమస్యలు పరిష్కరించాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాల్లో తరచు పర్యటీస్తూ గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం అందరి వద్ద ఉండాలన్నారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకమని, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదే య్‌రెడ్డి, సిఐ శశిధర్‌రెడ్డి ఎస్సై మహేష్‌లతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు మండలంలో మంత్రి పర్యటన

**పెగడపల్లి - ప్రభాతవార్త :** నేడు మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభానికై రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటన ఉన్నట్లు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న తెలిపారు. నందగిరిలో ఈత చెట్లు నాటుట, నామాపూర్‌లో కల్వర్టు, మ్యాకవెంకయ్యపల్లిలో గ్రామ పంచాయతీ నూతన భవనం, రాజారాంపల్లిలో గ్రామ పంచాయతీ నూతన భవనం, సీసీ రోడ్డు పనులు, కీచులాటపల్లిలో బిటీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన, శాలపల్లి, ఆడపపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులు ప్రారంభిచనున్నట్లు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.